VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : బుధవారం 09.09.2026
సంపుటి : 09 సంచిక : 90, పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com



కేంద్ర మంత్రి బండి సంజయ్ కు ఖమ్మం జిల్లా వైరా మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తల ఘన స్వాగతం పూలు చల్లి భుజాలపై ఎక్కించుకుని జై బీజేపీ, జై జై బండి సంజయ్ అంటూ నినదించిన కార్యకర్తలు

ఖమ్మం జిల్లా వెలుతురు సెప్టెంబర్ 08:

## బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్‌ను సద్వినియోగం చేసుకోండి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడంతో పాటు యువతలోని సృజనాత్మక ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న 'బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్–2026'ను యువ ఫిలిం మేకర్స్ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎఫ్‌డీసీ ఎండీ జి. ముకుంద రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా, సెట్విన్ మాజీ చైర్మన్ గిరిధర్ రెడ్డిలతో కలిసి ఛాలెంజ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. షార్ట్‌ఫిలింలు, పాటలు, వీడియోల ద్వారా యువత తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ ఛాలెంజ్ మంచి వేదికగా నిలుస్తుందన్నారు. బతుకమ్మ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, జానపద కళలు, సంప్రదాయాలతో పాటు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సృజనాత్మకంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని తెలిపారు. యువ ఫిలింమేకర్స్, విద్యార్థులు, ఔత్సాహిక కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఛాలెంజ్‌ను విజయవంతం చేయాలని మంత్రి కోరారు.

## తెలంగాణ అసెంబ్లీ తీరుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం..

- కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై విరుచుకుపడ్డ వైనం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**



ప్రజా సమస్యలను గాలికొదిలి అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఆడుతున్న డ్రామాలపై కేంద్ర హోంశాఖ రాష్ట్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీలో జరుగుతున్న పరిణామాలు, రెండు పార్టీల బజారు భాషను చూసి జనం అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు. సభలో స్పీకర్‌ను బీఆర్ఎస్ నేతలు అసభ్య పదజాలంతో దూషించడాన్ని ప్రజాస్వామ్యవాదులెవరూ జీర్ణించుకోలేరని బండి సంజయ్ స్పష్టం చేశారు. తాతా మధుతో పాటు విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడికి దిగిన బీఆర్ఎస్ నేతలను వెంటనే అరెస్ట్ చేసి జైలుకు పంపాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలను పూర్తిగా పక్కనపెట్టి రెండ్రోజులపాటు ఒకే అంశంపై చర్చ పేరుతో విలువైన సభా సమయాన్ని వృధా చేయడం దుర్మార్గమని ఆక్షేపించారు. "నువ్వు కొట్టినట్లు చేయి.. నేను ఏడ్చినట్లు చేస్తానంటూ" కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కలిసి కాంప్రమైజ్ పాలిటిక్స్‌తో ప్రజలను పిచ్చోళ్లను చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధ నిరసనలను కూడా ప్రభుత్వం అంగీకరించలేక అసహనంతో తప్పుల తప్పులు చేస్తోందని ఎద్దేవా చేశారు.

## రూ.15,000 కోట్ల ఫీజు బకాయిల విడుదలపై జోక్యం చేసుకోవాలి

- గవర్నర్‌కు బీజేపీ వినతిపత్రం
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదలయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి: గవర్నర్‌కు బీజేపీ వినతి
- ఫీజు బకాయిలు విడుదల చేసేలా కాంగ్రెస్ సర్కార్‌కు ఆదేశాలు ఇవ్వాలి: గవర్నర్‌ను కోరిన బీజేపీ ప్రతినిధి బృందం
- విద్యార్థుల భవిష్యత్తును కాపాడేలా ప్రభుత్వానికి తగిన సలహా ఇవ్వాలని విజ్ఞప్తి
- అసెంబ్లీలో కనీసం ఒక రోజైనా ఫీజు బకాయిలపై ప్రత్యేక చర్చ జరపాలి.
- ప్రజా సమస్యలను పక్కనపెట్టి కాంగ్రెస్ - బీఆర్ఎస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాయి..



- కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి స్పందన లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు హెచ్చరిక

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**

## శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 8:**

అసెంబ్లీ ఆవరణలో సోమవారం చోటుచేసుకున్న దురదృష్టకర పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఆయన ఛాంబర్‌లో కలసి పరామర్శించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన ఘటనలపై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి స్పీకర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన పరిణామాల పట్ల వారు విచారం వ్యక్తం చేశారు.అసెంబ్లీ ఆవరణలో అధికారులపై బీఆర్ఎస్ నాయకులు దాడులకు పాల్పడటం, మహిళా అధికారుల సమక్షంలో అనుచితంగా ప్రవర్తించడం వంటి ఘటనలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు. అంతే కాకుండా స్పీకర్‌ను ఉద్దేశించి అనుచిత పదజాలం ఉపయోగించడం శాసనసభ గౌరవానికి భంగం కలిగించే చర్యగా వారు అభివర్ణించారు. ఈ ఘట నల కు సంబంధించిన దృశ్యాలు, వార్తలు పత్రికలు, టెలివిజన్ ఛానళ్లతో పాటు వివిధ మీడియా వేదికల్లో విస్తృతంగా ప్రచురితమయ్యాయి. తనను వ్యక్తిగతంగా దూషించిన నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ తీవ్ర మనస్తాపానికి గురైన దృశ్యాలు చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం అసెంబ్లీకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీకర్ ఛాంబర్‌కు వెళ్లి గడ్డం ప్రసాద్‌ను పరామర్శించారు. నిన్నటి ఘటనలపై విచారం వ్యక్తం చేస్తూ ఆయనకు ధైర్యం చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ గౌరవం, స్పీకర్ పదవి ప్రతిష్టను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ ఘట నల కు సంబంధించిన దృశ్యాలు, వార్తలు పత్రికలు, టెలివి జన్ ఛానళ్లతో పాటు వివిధ స్పీకర్‌కు ప్రభుత్వం పూర్తి అండగా ఉం టుందని, ఘటనలకు బాధ్యులైన వారిపై నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్య మంత్రి హామీ ఇచ్చారు. శాసనసభలో క్రమశిక్షణ, గౌరవప్రదమైన చర్చలకు అన్ని పక్షాలు సహకరించాలని సీఎం, డిప్యూటీ సీఎం కోరారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల దాడిలో గాయపడిన మహిళా పోలీసులను పరామర్శించిన మంత్రి సీతక్క

- విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసులపై అసభ్య ప్రవర్తన అత్యంత దురదృష్టకరం


**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**



సోమవారం నాడు అసెంబ్లీ గేట్ వద్ద జరిగిన ఘటనలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల దాడిలో గాయపడిన మహిళా పోలీసులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అసెంబ్లీ ప్రాంగణంలో పరామర్శించారు.ఈ సందర్భంగా ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను మహిళా పోలీసు అధికారులు మంత్రి సీతక్కకు వివరించారు. విధి నిర్వహణలో ఉన్న తమ పట్ల కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసభ్యంగా ప్రవర్తించారని మహిళా పోలీసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.తమను అసభ్యకరంగా తాకారని, ఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియో విజువల్స్‌ను మంత్రి సీతక్కకు చూపిస్తూ మహిళా పోలీసులు ఫిర్యాదు చేశారు. తాము కేవలం తమకు కేటాయించిన విధులను నిర్వహిస్తున్న సమయంలో కొందరు నేతలు టీ షర్టులు విసిరేసి తమ మీదికి దూసుకొచ్చారని, దీంతో విధి నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని వివరించారు.అంతేకాకుండా, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అంతు చూస్తామని కొందరు బెదిరింపులకు పాల్పడ్డారని మహిళా పోలీసులు మంత్రి సీతక్క దృష్టికి తీసుకు వచ్చారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు తమ చుట్టూ చేరి.. ఒత్తిడికి గురి చేశారని, వాళ్ల ప్రవర్తన కారణంగా ఇబ్బందులు పడ్డా మని ఆవేదన చెందారు.

## శాసనసభలో స్పీకర్‌ను అగౌరవపరిచిన ఎమ్మెల్సీలపై అసెంబ్లీలో మంత్రి దామోదర రాజనర్సింహ కీలక తీర్మానం

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీల అనుచిత ప్రవర్తనపై సభ తీవ్ర ఖండన
- సభాపతి గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలు, ప్రవర్తనను తీవ్రంగా ఖండించిన శాసనసభ
- బాధ్యత వహించి సభాపతికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు విజ్ఞప్తి
- తీర్మానాన్ని, ఆధారాలను శాసనమండలి చైర్మన్‌కు పంపాలని నిర్ణయం



**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 8:**

తెలంగాణ శాసన మండలికి చెందిన బీఆర్ఎస్ సభ్యులు తాతా మధుసూదన్, ఎన్. నవీన్ కుమార్ రెడ్డి 2026 సెప్టెంబర్ 7న శాసనసభ ప్రాంగణంలోని గేట్ నంబర్ 3 సమీపంలో గౌరవ శాసనసభాపతిని ఉద్దేశించి చేసిన అవమానకర, కించపరిచే వ్యాఖ్యలను తెలంగాణ శాసనసభ తీవ్రంగా ఖండించింది.

## కేసీఆర్ పాలనలో సామాజిక న్యాయానికి తీరని అన్యాయం

- దళితులు, మహిళలకు కాంగ్రెస్ అత్యున్నత పదవులు కల్పించింది: టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 08:**



కేసీఆర్ పదేళ్ల ముఖ్యమంత్రి పాలనలో సామాజిక న్యాయానికి తీరని అన్యాయం జరిగిందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. సీఎల్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన పలు రాజకీయ, సామాజిక అంశాలపై స్పందించారు.టీషర్ట్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నాయనే కారణంతోనే సంబంధిత వ్యక్తిని అడ్డుకున్నామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను ప్రతిపక్ష నేత కేసీఆర్ ఇప్పటివరకు ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. తాతా మధు చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ స్క్రిప్ట్‌లో భాగమేనని, ఒక వ్యూహాన్ని రూపొందించి ఆయనతో ఆ వ్యాఖ్యలు చేయించారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ దళితులకు అత్యున్నత పదవులు కల్పించిందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## అసెంబ్లీ ఆవరణలో మానవత్వం చాటుకున్న మంత్రి వాకిటి శ్రీహరి

- నవీన్ మిట్టల్ పీఎస్ రాజు అకస్మాత్తుగా కుప్పకూలడంతో వెంటనే స్పందించిన మంత్రి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**



అసెంబ్లీ ఆవరణలో నవీన్ మిట్టల్ గారి పీఎస్ (పర్సనల్ సెక్రటరీ) రాజు అకస్మాత్తుగా కుప్పకూలడంతో మంత్రి వాకిటి శ్రీహరి గారు వెంటనే స్పందించారు. పరిస్థితిని గమనించిన మంత్రి ఆలస్యం చేయకుండా ఆయనకు CPR చేసి ప్రథమ చికిత్స అందించారు.అనంతరం వైద్య సిబ్బందిని పిలిపించి, బాధితుడిని వెంటనే అంబులెన్సు లో ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు.

## కూరగాయలు, పండ్లతోటలు, తృణధాన్యాల సాగు విస్తరణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి: సీఎస్ సంజయ్ జాజు

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 8:**



రాష్ట్రంలో కూరగాయలు, పండ్లతోటలు, తృణధాన్యాలు, ప్రత్యామ్నాయ పంటల సాగును మరింత విస్తరించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు.కూరగాయలు, పండ్లతోటలు, ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రోత్సాహంపై మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎస్ సంజయ్ జాజు అధ్యక్షతన సమావేశం జరిగింది.

## ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులు, వాణిజ్యాన్ని పెంచాలని తెలంగాణ ప్రయత్నం : ఉత్తమ్

**న్యూఢిల్లీ, వెలుతురు సెప్టెంబర్ 8:**



తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం న్యూఢిల్లీలో ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఆ దేశ క్యాబినెట్ సభ్యుడు శ్రీ ఫ్రాన్సిస్కో పి. టు లారెల్ జూనియర్‌తో సమావేశమయ్యారు. (ఫిలిప్పీన్స్‌లో శ్రీ ఫ్రాన్సిస్కో పి. టు లారెల్ జూనియర్ నిర్వహిస్తున్న పదవి, భారతదేశంలో నీటిపారుదల, వ్యవసాయం మరియు ఆహార శాఖల బాధ్యతలు నిర్వహించే కేంద్ర క్యాబినెట్ మంత్రి హోదాకు సమానం.)

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల దాడిలో గాయపడిన మహిళా పోలీసులను పరామర్శించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**

చొక్కాలు తొలగించి.. అసభ్యంగా తమ వైపునకు దూసుకొచ్చారని, వారి అగ్రెస్సివ్ ప్రవర్తనతో తల దించుకోవాల్సి వచ్చిందని, తమ ప్రతిష్టకు భంగం వాటిలిందని మహిళా పోలీసులు మనస్థాపానికి గురయ్యారు.తమ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన దృశ్యాలు, ఫోటోలు సామాజిక మాధ్యమాలు, మీడియాలో రావడంతో తమ కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని మహిళా పోలీసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో డ్యూటీలు చేయాల్సిన అవసరం ఏముందని కుటుంబ సభ్యుల నుంచి కూడా తమపై ఒత్తిడి వస్తోందని తెలిపారు.

**మహిళా పోలీసుల ఆవేదనను విన్న మంత్రి సీతక్క వారికి ధైర్యం చెప్పారు.**

“మీరు ధైర్యంగా ఉండండి. విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసులకు ప్రజా ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుంది. మీరు మీ డ్యూటీ మీరు నిబద్ధతతో చేయండి. ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదు. చట్టం తన పని తాను చేసుకుంటుంది. మీ పట్ల అనుచితంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటాం” అని మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు.విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, వారిపై దాడులకు పాల్పడటం ఏమాత్రం సమర్థనీయం కాదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళల గౌరవం, భద్రత గురించి పెద్ద పెద్ద మాటలు చెప్పేవారే మహిళా పోలీసుల పట్ల ఇలా ప్రవర్తించడం అత్యంత బాధాకరమని అన్నారు.మహిళా ఉద్యోగులు, మహిళా పోలీసులు తమ విధులను నిర్భయంగా నిర్వహించే వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఏ చర్యనైనా ప్రజా ప్రభుత్వం ఉపేక్షించదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# కూరగాయలు, పండ్లతోటలు, తృణధాన్యాల సాగు విస్తరణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి: సీఎస్ సంజయ్ జాజు

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 8:**

రాష్ట్రంలో కూరగాయలు, పండ్లతోటలు, తృణధాన్యాలు, ప్రత్యామ్నాయ పంటల సాగును మరింత విస్తరించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు.కూరగాయలు, పండ్లతోటలు, ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రోత్సాహంపై మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎస్ సంజయ్ జాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ. అల్దాస్ జానయ్య, పీవీ నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ. ఎం. జ్ఞాన ప్రకాష్, హార్టికల్చర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా. దండా రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, రైతులకు అధిక ఆదాయం అందించే కూరగాయల సాగును మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కూరగాయలు, పండ్లతోటలు, తృణధాన్యాలు, ప్రత్యామ్నాయ పంటల సాగుకు అనుకూలమైన ప్రాంతాలను గుర్తించి, సాగు విస్తీర్ణాన్ని పెంచేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం, ఆర్థిక వనరులు, మార్కెటింగ్ సదుపాయాలను అందించేందుకు నాబార్డ్‌తో పాటు అన్ని సంబంధిత సంస్థలు, ఏజెన్సీల సహాయ సహకారాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో నీటి వనరుల సమర్థ వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని, కూరగాయలు, పండ్లతోటలు మరియు ప్రత్యామ్నాయ పంటల్లో డ్రిప్ ఇరిగేషన్‌ను మరింత విస్తృతంగా ప్రోత్సహించాలని సీఎస్ సూచించారు.వ్యవసాయ, ఉద్యానవన శాఖలతో పాటు వ్యవసాయ, వెటర్నరీ విశ్వవిద్యాలయాలు సమన్వయంతో పనిచేసి రైతులకు మెరుగైన సాంకేతిక మార్గదర్శకత్వం అందించాలని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ తీరుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం..

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**

**గాలికొదిలిన ప్రజా సమస్యలు**

రాష్ట్రంలో 22ఏ భూముల సమస్యతో జనం అల్లాడిపోతుంటే, మంత్రులు, అధికార పార్టీ నేతలు వేల కోట్ల రూపాయల భూ దందాలకు పాల్పడుతున్నారని బండి సంజయ్ విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రాక, సర్టిఫికెట్లు అందక లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. సాగునీరందక దక్షిణ తెలంగాణ రైతాంగం ఆందోళనలో ఉందని, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు, డీఏలు–పెండింగ్ బిల్లులు రాక ఉద్యోగులు, ఉపాధ్యాయులు గగ్గోలు పెడుతున్నారని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, నిత్యావసర ధరలు అమాంతం పెరిగిపోవడం, పారిశుధ్య లోపం వల్ల రోగాలపాలై ప్రజలు ఆసుపత్రులపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై చర్చించి పరిష్కారం చూపాల్సిన శాసనసభను తమ రాజకీయ స్వార్థానికి వాడుకుంటున్నారని మండిపడ్డారు.

**పోలీసుల తీరుపై, బీజేపీ కార్యకర్తలపై లాఠీఛార్జ్ పై ఆగ్రహం**

శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపిన బీజేపీ కార్యకర్తలపై పోలీసులు రక్తం కారేలా కొట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యబద్ధ నిరసనలను అడ్డుకునేలా, అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో బీఆర్ఎస్ నేతలకు ఎలాంటి గాయాలు కాకపోయినా ఏదో పెద్ద ప్రమాదం జరిగినట్లు షో చేస్తున్నారని విమర్శించారు.

**కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు**

ప్రధాన ప్రతిపక్షంగా ఉండే అర్హతను బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడో కోల్పోయిందని బండి సంజయ్ స్పష్టం చేశారు. అసెంబ్లీకే రాని కేసీఆర్‌కు ప్రధాన ప్రతిపక్ష నేత హోదా ఎందుకని నిలదీశారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై దాడి, కేసీఆర్ హత్యాయత్నం లాంటి వార్తలు పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కలుగులో దాక్కున్నారని, గతంలో తన తలను 6 ముక్కలు చేస్తానని అప్పట్లో కేసీఆర్ బెదిరించిన విషయాన్ని గుర్తుచేశారు. కనీసం ఎర్రవల్లిలోనైనా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కేసీఆర్ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందేనని, రెండు పార్టీలు కలిసి ప్రజలను దోచుకుతింటున్నాయని ఆరోపించారు.అసెంబ్లీలో బీజేపీ సభ్యులకు కనీసం మాట్లాడే అవకాశం కూడా ఇవ్వడం లేదని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా డ్రామాలు కట్టిపెట్టి ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించి పరిష్కార మార్గాలు చూపాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో త్వరలో అధికారంలోకి రాబోయేది బీజేపీ మాత్రమేనని, డబుల్ ఇంజిన్ సర్కారుతోనే రాష్ట్రంలో అసలైన అభివృద్ధి సాధ్యమని తేల్చిచెప్పారు.



# ముఖ్యమంత్రే గూండాగిరిని ప్రోత్సహిస్తే శాంతిభద్రతలు ఎలా ఉంటాయి: కవిత

- రాజకీయ ప్రత్యర్థులను రాజకీయంగా ఎదుర్కోవాలే తప్ప.. చావును కోరుకోవడం ఏమిటి?
- షాద్‌నగర్ ఎమ్మెల్యే దూషణలను కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఉపేక్షిస్తోంది?
- రాజకీయాలు పక్కన పెట్టి అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించాలి
- ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులకు వయోపరిమితి పెంచాలని డిమాండ్




**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 8:**

రాష్ట్ర ముఖ్యమంత్రే సొంత పార్టీ నేతలను ఉసిగొల్పుతూ గూండాగిరిని ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసమని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలపై మంగళవారం ఆమె ‘ఎక్స్’ వేదికగా స్పందించారు.రాజకీయ ప్రత్యర్థులను రాజకీయంగానే ఎదుర్కోవాలే తప్ప వారి ప్రాణాలను కోరుకోవడం ఏమిటని కవిత నిలదీశారు. షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నోటి దురుసుతో ప్రత్యర్థి నాయకులు, కులాలు, వ్యవస్థలను దూషించడం ఇదే తొలిసారి కాదని ఆమె అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్న ఎమ్మెల్యేపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే చేసిన దూషణలను కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుందా? అని నిలదీశారు.ప్రతిపక్ష నాయకుడి ఇంటిపైకి అధికార పార్టీ నాయకులు దండయాత్రగా వెళ్లడం ఏమిటని కవిత ప్రశ్నించారు. ముఖ్యమంత్రే తన పార్టీ నాయకులను ఇలాంటి చర్యలకు ప్రోత్సహించడం ఆందోళనకరమన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పనిచేస్తోందా లేదా అన్న సందేహం ప్రజల్లో కలుగుతోందని వ్యాఖ్యానించారు.

**ప్రజా సమస్యలను పక్కనపెట్టి అసెంబ్లీ సమయాన్ని వృథా చేయొద్దు**

రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతుంటే అధికార పార్టీ, ప్రధాన ప్రతిపక్షం ప్రజా సమస్యలను పక్కనపెట్టి అసెంబ్లీ వేదికగా రాజకీయాలకు ప్రాధాన్యం ఇవ్వడం బాధాకరమని కవిత అన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అందక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, 22ఏ నిషేధిత భూముల జాబితాలో తమ భూములు నమోదవడంతో రైతులు, సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఉద్యోగ నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని, యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.జీవో నంబర్ 97ను రద్దు చేయాలని పాలిటెక్నిక్ విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారని, రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యాచారాలతో మహిళలు భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. నాణ్యమైన భోజనం, వసతులు లేక గురుకుల విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏలు సహా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిధ వర్గాల ప్రజలు ఆందోళన చెందుతున్నారని కవిత పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అసెంబ్లీకి ఉన్న విలువైన సమయాన్ని రాజకీయ వివాదాలతో వృథా చేయడం సరికాదన్నారు. కనీసం రేపటి నుంచైనా అసెంబ్లీలో ప్రజా సమస్యలపై సమగ్రంగా చర్చించి, వాటికి పరిష్కారాలు చూపించే దిశగా నిర్ణయాలు తీసుకోవాలని ఆమె కోరారు.

**ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల వయోపరిమితిని వెంటనే పెంచాలి**

పోలీసు ఉద్యోగాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు వయోపరిమితిని పెంచాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సై ఉద్యోగాలకు 38 ఏళ్లు, కానిస్టేబుల్ ఉద్యోగాలకు 36 ఏళ్ల వరకు వయోపరిమితి కల్పించాలని కోరారు. వయోపరిమితిని పెంచకుండానే ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేయడం వల్ల వేలాది మంది నిరుద్యోగులు అర్హత కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.వివిధ జిల్లాలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులు మంగళవారం తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో కవితను కలిసి తమ సమస్యలను వివరించారు. వయోపరిమితి పెంచకపోవడం వల్ల తాము పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం కోల్పోతున్నామని వారు తెలిపారు. వారి సమస్యపై స్పందించిన కవిత.. నిరుద్యోగ అభ్యర్థులకు తెలంగాణ రక్షణ సేన అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేస్తే రాజకీయంగా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని కవిత హెచ్చరించారు.

**వయోపరిమితి పెంచిన తర్వాతే నోటిఫికేషన్ ఇవ్వాలి**

ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు వయోపరిమితిని తప్పనిసరిగా పెంచి నోటిఫికేషన్ జారీ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో నిరుద్యోగుల పాత్ర కీలకమని, కాంగ్రెస్ కార్యకర్తల కంటే ఎక్కువగా నిరుద్యోగులు ఆ పార్టీకి మద్దతుగా నిలిచారని అన్నారు. అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు గడుస్తున్నా నిరుద్యోగులకు సరైన స్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వలేదని విమర్శించారు. 2024లో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ సందర్భంగా జీవో నంబర్ 31 ద్వారా రెండేళ్ల వయోపరిమితి పెంచుతామని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. అయితే ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేయడంలో ప్రభుత్వం జాప్యం చేయడంతో అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రభుత్వ జాప్యం కారణంగా ప్రస్తుతం జారీ చేస్తున్న నోటిఫికేషన్‌కు కనీసం నాలుగేళ్ల వయోపరిమితి పెంచాల్సిన అవసరం ఉందని కవిత పేర్కొన్నారు. అయితే జీవో నంబర్ 31లో పేర్కొన్న రెండేళ్ల వయోపరిమితి పెంపును కూడా అమలు చేయకపోవడంతో లక్షలాది మంది అభ్యర్థులు అర్హత కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వయోపరిమితి పెంచకపోవడం వల్ల సుమారు మూడు లక్షల మంది అభ్యర్థులు పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందని కవిత తెలిపారు. ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంతో పరిగణించి ఎస్సై ఉద్యోగాలకు 38 ఏళ్లు, కానిస్టేబుల్ ఉద్యోగాలకు 36 ఏళ్ల వయోపరిమితిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**20 వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయాలి**

పోలీసు ఉద్యోగాల భర్తీ విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తోందని కవిత విమర్శించారు. రాష్ట్రంలో సుమారు 20 వేల పోలీసు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ కేవలం 7 వేల పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఖాళీగా ఉన్న మొత్తం 20 వేల పోలీసు పోస్టులను భర్తీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రస్తుత నోటిఫికేషన్‌లో జిల్లాకు 200 పోస్టులు కూడా లేని పరిస్థితి ఉందని, లక్షలాది మంది నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఈ సంఖ్య ఏమాత్రం సరిపోదని అన్నారు.పోలీసు ఉద్యోగాల భర్తీపై హోంశాఖ ఒక విధంగా, ప్రభుత్వం మరో విధంగా ప్రకటనలు చేస్తోందని కవిత విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలపై స్పష్టమైన వైఖరి ప్రకటించి, 20 వేల పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసి భర్తీ ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల హక్కుల కోసం తెలంగాణ రక్షణ సేన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

# కేసీఆర్ పాలనలో సామాజిక న్యాయానికి తీరని అన్యాయం

గతంలో ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న వ్యక్తిని తొలగించేందుకు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన చరిత్ర కేసీఆర్‌కు ఉందని విమర్శించారు. రాజయ్యను అర్ధరాత్రి బర్తరఫ్ చేసిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దళిత స్పీకర్‌ను అవమానించిన సందర్భంలో కేసీఆర్ ఖండించలేదని ఆరోపించారు. మహిళలకు ప్రాధాన్యత ఇవ్వకుండా క్యాబినెట్‌ను నిర్వహించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎప్పుడూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన సందర్భం లేదని అన్నారు.కేసీఆర్‌తో పోలిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సామాజిక స్పృహ ఎక్కువగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ‘అధ్యక్షా’ అని సంబోధించాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకావడం లేదని విమర్శించారు. ఏ రాష్ట్రంలోనూ ప్రతిపక్ష నాయకుడు ఫామ్‌హౌస్‌లో ఉంటూ రాజకీయాలు నడపడం చూడలేదని అన్నారు.

**22-ఏ అంశంపై సమూల సమీక్ష**

22–ఏ భూముల అంశాన్ని సమూలంగా సమీక్షించి, అవసరమైన సవరణలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

**పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులపై కసరత్తు**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని ఆయన తెలిపారు. ఖమ్మం–నల్గొండ–వరంగల్ నియోజకవర్గానికి నాలుగు పేర్లను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్–రంగారెడ్డి–మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి కూడా నాలుగు పేర్లను పరిశీలిస్తున్నట్లు చెప్పారు.హైదరాబాద్–రంగారెడ్డి–మహబూబ్‌నగర్ నియోజకవర్గాన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. మరో రెండు మూడు రోజుల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లు ఖరారయ్యే అవకాశం ఉందని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

**వ్యక్తిగత అంశాలపై స్పష్టత**

ఒక అంశాన్ని రెండోసారి వివాదంగా మారకుండా ముగించుకోవాలని మంత్రి కొండా సురేఖకు తాను సూచించానని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. తాను మంత్రి కావాలని ఎప్పుడూ కోరుకోలేదని, ఇప్పటివరకు తనను ఎవరూ ఆ విషయమై అడగలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరి ఆకాంక్ష రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడటమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

# రూ.15,000 కోట్ల ఫీజు బకాయిల విడుదలపై జోక్యం చేసుకోవాలి: గవర్నర్‌కు బీజేపీ వినతిపత్రం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**

తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయించేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ ప్రతినిధి బృందం లోక్ భవన్‌లో గౌరవ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా గారిని కలిసి వినతిపత్రం అందజేసింది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారి నేతృత్వంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. ఎన్. గౌతమ్ రావు గారు, టి. వీరేందర్ గౌడ్ గారు, వేముల అశోక్ గారు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయశ్రీ గారు, డా. కళ్యాణ్ నాయక్ గారు, రాష్ట్ర కార్యదర్శులు మహిపాల్ రెడ్డి గారు, భరత్ ప్రసాద్ గారు, బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి. సుభాష్ గారు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుందే గార్లతో పాటు నిన్నటి ఆందోళనలో పోలీసుల లాఠీఛార్జీలో గాయపడిన యువమోర్చా కార్యకర్తలు గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.గవర్నర్‌తో భేటీ అనంతరం శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు మీడియాతో మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ పాలన నుంచి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు దాదాపు 40 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం ఎదురుచూస్తూ తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. హైకోర్టు చీవాట్లు పెట్టడంతో పాటు బీజేపీ చేపట్టిన నిరంతర ఆందోళనలు, నిరసన కార్యక్రమాల వల్లే ఈ విద్యాసంవత్సరం కొత్తగా చేరిన విద్యార్థులకు నామమాత్రంగా అయినా నిధులు మంజూరయ్యాయని, అయితే దాదాపు రూ.15,000 కోట్ల పాత బకాయిలు విడుదల కాకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులకు కళాశాలల నుంచి సర్టిఫికెట్లు అందక వారి భవిష్యత్తు అంధకారంలో పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు రాకపోవడంతో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు బీఏ, బీకాం, బీఎస్సీ, ఇంజనీరింగ్, ఫార్మసీ లెక్చరర్లు, ప్రొఫెసర్లకు పూర్తి జీతాలు ఇవ్వలేక సగం జీతాలతోనే నడిపిస్తున్నాయని, దీనివల్ల రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు దారుణంగా పడిపోయే ప్రమాదం ఏర్పడిందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశా ఖ మంత్రిగా ఉండి కూడా విద్యా వ్యవస్థను ఇలా నిర్వీర్యం చేయడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థను కాపాడేందుకు ఫీజు బకాయిలను విడుదల చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, తగిన సలహాలు ఇవ్వాలని గవర్నర్‌ను కోరినట్లు చెప్పారు. దీనిపై సానుకూలంగా స్పందించిన గవర్నర్ గారు.. ముఖ్యమంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకునేలా సలహా ఇస్తానని హామీ ఇచ్చారని రాంచందర్ రావు గారు వెల్లడించారు.అదేవిధంగా శాసనసభలో జరుగుతున్న పరిణామాలపై రాంచందర్ రావు గారు తీవ్రంగా మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలే కారణమని, అందుకే ఆ రెండు పార్టీలు కుమ్మక్కై అసెంబ్లీలో ఈ అంశంపై చర్చ జరగకుండా ప్రజలకు సంబంధం లేని అంశాలపై మాట్లాడుతూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దృష్టిని పక్కదారి పట్టించడం మాని, జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కనీసం ఒక్క రోజైనా పూర్తిగా ఫీజు రీయిం బర్స్‌మెంట్ బకాయిలపై ప్రత్యేక చర్చ (స్పెషల్ సెషన్) నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థుల హక్కుల కోసం శాంతియుతంగా నిరసనలు చేస్తుంటే కాంగ్రెస్ ప్రభు త్వం లాఠీఛార్జీలు, ముందస్తు అరెస్టులు, అక్రమ కేసులు బనా యిస్తూ దున్నపోతుపై వాన పడినట్లుగా నిమ్మకు నీరెత్తిన ట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. నిన్నటి ఆందోళనలో పోలీ సుల దాడి వల్ల తీవ్రంగా గాయపడి పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు ఆస్పత్రుల్లో ఐసీయూలో ఆవేదన వ్యక్తం చేశారు. . గవర్నర్‌కు వినతిపత్రం అందజేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి వచ్చే స్పందన కోసం కొన్ని రోజులు వేచి చూస్తామని, అప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని శ్రీ ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు.

# ఢిల్లీలో భవనం కూలి విద్యార్థుల మృతి: ప్రధాని మోదీ వెంటనే స్పందించాలి

**Gen Z గురించి మాట్లాడే మోదీకి విద్యార్థుల ప్రాణాలపై స్పందించడానికి రెండు నిమిషాలు కూడా లేదా? దేశం కోసం, ధర్మం కోసం అంటూ యువతను మభ్యపెడుతున్నారు.. కానీ వారి భద్రతను మాత్రం గాలికొదిలేశారు: ప్రసన్నకుమార్ శర్మ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 8:** ఢిల్లీలో భవనం కూలిన ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం, అందులో ఐదుగురు విద్యార్థులు ఉండటం దేశ రాజధానిలో విద్యార్థుల భద్రత ఎంత దారుణంగా ఉందో తెలియజేస్తోందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ పి. ప్రసన్నకుమార్ శర్మ అన్నారు.సోన్‌భద్రకు చెందిన అభిషేక్, ఔరయ్యకు చెందిన పవన్, దేవాస్‌కు చెందిన అర్పిత్, కట్నీకి చెందిన అక్షత్, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన యువరాజ్, 75 ఏళ్ల సురేంద్ర సింగ్‌తో పాటు గుర్తింపు తెలియని మరో వ్యక్తి ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు. "వీరు కేవలం పేర్లు కాదు.. ఒక్కొక్కరి వెనుక ఒక కుటుంబం ఉంది, ఒక భవిష్యత్తు ఉంది, ఎన్నో కలలు ఉన్నాయి. ఢిల్లీలోని భవనం కూలి వారి జీవితాలు ముగిశాయి. కానీ దేశ ప్రధానమంత్రికి కనీసం రెండు నిమిషాలు కేటాయించి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేయడానికి కూడా సమయం లేకపోవడం అత్యంత బాధాకరం" అని ప్రసన్నకుమార్ శర్మ తీవ్రంగా విమర్శించారు.

**1. Gen Z గురించి మాట్లాడే ముందు విద్యార్థుల ప్రాణాలకు భద్రత కల్పించండి**

ప్రధాని నరేంద్ర మోదీ పదేపదే Gen Z గురించి మాట్లాడుతున్నారని, అయితే దేశ రాజధానిలోనే యువ విద్యార్థులు అసురక్షిత భవనాల్లో, అనుమానాస్పద PGల్లో నివసిస్తూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవించాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందో ప్రధాని సమాధానం చెప్పాలని శర్మ డిమాండ్ చేశారు."మోదీ జీ.. మీరు ఏ ముఖంతో Gen Z గురించి మాట్లాడుతున్నారు? దేశ భవిష్యత్తు అని చెప్పుకునే యువతకు సురక్షితమైన నివాసం, హాస్టల్ సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత కాదా?" అని ప్రశ్నించారు.

**2. ఏడుగురి మరణానికి బాధ్యత ఎవరిది? ఐదుగురు విద్యార్థుల కుటుంబాలకు ఎవరు సమాధానం చెబుతారు?**

ఈ ఘటనలో ఏడుగురు మరణించగా, వారిలో ఐదుగురు విద్యార్థులు ఉండటం అత్యంత ఆందోళనకరమని శర్మ అన్నారు.భవన భద్రతను ఎవరు పర్యవేక్షించారు? అక్రమ నిర్మాణాలను ఎవరు అనుమతించారు? నిబంధనలు పాటించని PGలను ఎవరు తనిఖీ చేశారు? విద్యార్థుల భద్రతను నిర్ధారించడంలో విఫలమైన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు? అనే ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు."అమాయక విద్యార్థుల ప్రాణాలు పోతున్నాయి.. కానీ ఇప్పటివరకు జవాబుదారీతనం ఎక్కడ? బాధ్యులపై చర్యలు ఎక్కడ?" అని శర్మ నిలదీశారు.

**3. ఢిల్లీ యూనివర్సిటీలో హాస్టళ్లు లేవు.. విద్యార్థులకు సురక్షితమైన నివాసం లేదు**

ఢిల్లీ యూనివర్సిటీలో లక్షలాది మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ, అందరికీ సరిపడే స్థాయిలో హాస్టల్ సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు సమీపంలోని ప్రైవేట్ PGలను ఆశ్రయించాల్సి వస్తోందని శర్మ అన్నారు.హాస్టల్ సదుపాయాల కొరత కారణంగా విద్యార్థులు అధిక అద్దెలు చెల్లిస్తూ PGల్లో ఉండాల్సి వస్తోందని, రోజూ గంటల తరబడి ప్రయాణించడం సాధ్యం కాకపోవడంతో వారు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ వసతులపై ఆధారపడుతున్నారని తెలిపారు."కాలేజీల్లో సీట్లు పెంచడం మాత్రమే అభివృద్ధి కాదు. విద్యార్థులకు సురక్షితమైన హాస్టళ్లు కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యత. విద్యార్థులు చదువుకోవడానికి ఢిల్లీకి వచ్చి ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి రావడం పాలకుల వైఫల్యానికి నిదర్శనం" అని అన్నారు.

**4. అక్రమ నిర్మాణాలు, అసురక్షిత PGలపై తక్షణమే బుల్డోజర్ చర్యలు కాదు.. చట్టబద్ధమైన కఠిన చర్యలు కావాలి**

కాలేజీల చుట్టుపక్కల అక్రమ నిర్మాణాలు, భద్రతా ప్రమాణాలు పాటించని PGలు, అధిక అద్దెల వసూళ్లు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ప్రసన్న కుమార్ శర్మ ఆరోపించారు.అధిక ఆదాయం కోసం భవనాలపై అంతస్తుల మీద అంతస్తులు నిర్మిస్తూ, విద్యార్థుల ప్రాణ భద్రతను పట్టించుకోకపోవడం తీవ్రమైన నేరమని అన్నారు.ఢిల్లీలోని యూనివర్సిటీలు, కాలేజీల పరిసరాల్లోని అన్ని PGలు, హాస్టళ్లు, పాత భవనాలు, అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక భద్రతా ఆడిట్ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

**5. మాటల గారడీ కాదు.. యువతకు భద్రత, విద్య, ఉపాధి కావాలి**

ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలు, భారీ ప్రసంగాలు, నినాదాలతో యువత భవిష్యత్తు మారదని శర్మ అన్నారు."ఎన్నికల ప్రసంగాల్లో మాటల గారడీని ప్రజలు ఎలాగో భరించగలరు.



కానీ అదే మాటల గారడీ ప్రభుత్వ విధానంగా మారి చివరకు ప్రజల ప్రాణాలను బలితీసుకుంటే మాత్రం దేశం ప్రశ్నించాల్సిందే" అని అన్నారు.విద్యార్థుల ముందు ఉపన్యాసాలు ఇవ్వడం కంటే, వారి భవిష్యత్తును కాపాడే విధానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**6. దేశభక్తి, ధర్మం పేరుతో రాజకీయాలు కాదు.. మానవ ప్రాణాల రక్షణే అసలైన దేశభక్తి**

దేశం కోసం, ధర్మం కోసం అంటూ ప్రజలను భావోద్వేగాలకు గురిచేస్తూ రాజకీయ లబ్ధి పొందే వారు ముందుగా దేశ భవిష్యత్తైన యువత ప్రాణాలను కాపాడాలని ప్రసన్నకుమార్ శర్మ అన్నారు. "దేశభక్తి అంటే నినాదాలు కాదు.. దేశ యువత ప్రాణాలను కాపాడటం.

ధర్మం అంటే రాజకీయ ప్రసంగాలు కాదు.. అన్యాయం జరిగినప్పుడు బాధితుల పక్షాన నిలబడటం. హిందూ మతం పేరుతో రాజకీయాలు చేసే ముందు మానవ ప్రాణాల విలువను గుర్తించాలి" అని ఆయన స్పష్టం చేశారు.

**ప్రధాని మోదీ వెంటనే స్పందించాలి**

ఢిల్లీలో జరిగిన ఈ విషాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెంటనే స్పందించాలని, మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేయడంతో పాటు తగిన ఆర్థిక సహాయం అందించాలని ప్రసన్నకుమార్ శర్మ డిమాండ్ చేశారు.ఈ ఘటనపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపించి, భవన భద్రతా నిబంధనలను ఉల్లంఘించిన వారితో పాటు నిర్లక్ష్యానికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అదేవిధంగా ఢిల్లీలోని విద్యార్థుల నివాస ప్రాంతాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ప్రమాదకరమైన భవ నాలను గుర్తించి, విద్యార్థుల ప్రాణాలకు ముప్పు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు."ఇకనైనా విద్యార్థుల ముందుకు వెళ్లినప్పుడు కోపంగా మాట్లాడే మామయ్యలా, హోమియోపతి తీపి మాత్రలలాంటి మాటల తో కాకుండా.. వారి జీవితాలకు ఉపయోగపడే విషయాలు మాట్లాడండి. విద్యా ర్థులకు లఫ్ఫాజీ కాదు——భద్రత, విద్య, ఉపాధి, హాస్టళ్లు, మంచి భవిష్యత్తు కావాలి " అని శర్మ అన్నారు. "అమాయక విద్యా ర్థుల ప్రాణాలను కాపాడాలని, ప్రభు త్వాన్ని జవాబుదారీగా నిలదీయాలని కోరడం రాజకీయమైతే.. అలాంటి రాజకీ యాలు దేశానికి ఇంకా ఎక్కువగా అవసరం. ప్రజల ప్రాణాల కోసం ప్రశ్నించడం, విద్యార్థుల భవి ష్యత్తు పోరాడటం కాంగ్రెస్ పార్టీ బా ధ్యత" ప్రసన్నకుమార్ శర్మ స్పష్టం చేశారు.

పి. ప్రసన్నకుమార్ శర్మ
జనరల్ సెక్రటరీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అటాచ్డ్ టు పీసీసీ ప్రెసిడెంట్ & ఆఫీస్

# గ్రేటర్ హైదరాబాద్‌లో 'థర్డ్ షిఫ్ట్' బస్సులకు భారీ ఆదరణ

- ఏడు రోజుల్లో 9,286 మంది ప్రయాణం
- ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని రూట్లలో రాత్రి సర్వీసులు: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 8:** గ్రేటర్ హైదరాబాద్‌లో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, అర్ధరాత్రి వేళల్లో ప్రజా రవాణాకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని టి.జి.ఎస్.ఆర్టీసీ ప్రారంభిం చిన 'థర్డ్ షిఫ్ట్' లేదా రాత్రిపూట బస్సు సర్వీసులకు ప్రయాణి కుల నుంచి విశేష స్పందన లభిస్తోం దని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రయాణికుల విజ్ఞప్తులు, రాత్రి పూట అధిక ట్రాఫిక్ రద్దీ, ఉద్యోగులు, విద్యార్థులు, ఇతర వర్గాల ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 2026 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో ఆరు ప్రధాన రూట్లలో రాత్రిపూట ప్రత్యేక బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు మంత్రి తెలిపారు.

**రాత్రిపూట అందుబాటులో ఉన్న సర్వీసులు**

రూట్ నం. 222A కోఠి – పటాన్‌చెరు అబిడ్స్, లక్డికాపూల్, కేర్ హాస్పిటల్, అన్నపూర్ణ, ఉషాకిరణ్, గుట్లబేగంపేట్, కొండాపూర్ క్రాస్ రోడ్, హఫీజ్‌పేట్, లింగంపల్లి, రామచంద్రాపురం, బీరంగుడి మీదుగా పటాన్‌చెరు వరకు సర్వీసులు.

**4 బస్సులు - 16 ట్రిప్పులు - 45 నిమిషాల ఫ్రీక్వెన్సీ**

రూట్ నం. 218 – అఫ్జల్‌గంజ్ – పటాన్‌చెరు CBS, కోఠి, లక్డికాపూల్, ఎస్.ఆర్. నగర్, వై జంక్షన్, KPHB, మియాపూర్, లింగంపల్లి, రామచంద్రాపురం మీదుగా సర్వీసులు.

**2 బస్సులు - 8 ట్రిప్పులు - 75 నిమిషాల ఫ్రీక్వెన్సీ**

రూట్ నం. 219 – సికింద్రాబాద్ – పటాన్‌చెరు. ప్యారడైజ్, తాడ్‌బండ్, బోయిన్‌పల్లి, బాలానగర్ క్రాస్ రోడ్, IDPL, ప్రశాంత్ నగర్, కూకట్‌పల్లి, KPHB, హైదర్‌నగర్, గంగారం, లింగంపల్లి, రామచంద్రాపురం మీదుగా పటాన్‌చెరు వరకు.

**2 బస్సులు — 8 ట్రిప్పులు — 75 నిమిషాల ఫ్రీక్వెన్సీ**

రూట్ నం. 290U – హయత్‌నగర్ సికింద్రాబాద్భా గ్యలత, పనామా, ఎల్.బి. నగర్, అల్కాపురి, నాగోల్, నాగోల్ మెట్రో స్టేషన్, సర్వే ఆఫ్ ఇండియా, NGRI, తార్నా క, అలుగడ్డబావి, చిలకలగూడ, రాతిఫైల్, సికింద్రాబాద్ ఆల్ఫా, JBS మీదుగా సర్వీసులు.

**3 బస్సులు - 14 ట్రిప్పులు - 75 నిమిషాల ఫ్రీక్వెన్సీ**

రూట్ నం. 195W – బాచుపల్లి – వేవ్‌రాక్ నిజాంపేట్, నిజాంపేట్ క్రాస్ రోడ్, JNTU, హైటెక్ సిటీ, ESIC, ఇందిరానగర్, ఇన్ఫోసిస్, ఇన్ఫోటెక్ మీదుగా వేవ్‌రాక్ వరకు.3 బస్సులు – 18 ట్రిప్పులు – 40 నిమిషాల ఫ్రీక్వెన్సీరూట్ నం. 10H – కొండాపూర్ సికింద్రాబాద్మ్లా జా, పోలీస్ లైన్స్, స్టేట్ హోమ్, ఉషాకిరణ్, సైబర్ టవర్స్ మీదుగా సికింద్రాబాద్ వరకు.

**2 బస్సులు - 6 ట్రిప్పులు - 50**



**నిమిషాల ఫ్రీక్వెన్సీ**

ఏడు రోజుల్లో 9,286 మంది ప్రయాణంసెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభించిన ఈ రాత్రిపూట సర్వీసుల్లో కేవలం ఏడు రోజుల్లోనే 9,286 మంది ప్రయాణికులు ప్రయాణించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.అర్ధరాత్రి వేళల్లో కూడా ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రజా రవాణా అందుబాటులోకి రావడంతో హైదరాబాద్ మహానగర ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.

**మరిన్ని రూట్లలో థర్డ్ షిఫ్ట్ సేవలు**

ప్రజల నుంచి మరిన్ని కొత్త రూట్లలో రాత్రిపూట బస్సు సర్వీసులు ప్రారంభించాలంటూ విజ్ఞప్తులు వస్తున్నాయని మంత్రి తెలిపారు. ప్రయాణికుల డిమాండ్లను, రద్దీని, రూట్ల అవసరాలను అధికారులు సమగ్రంగా పరిశీలించి భవిష్యత్తులో మరిన్ని ప్రధాన మార్గాల్లో థర్డ్ షిఫ్ట్ సర్వీసులను విస్తరిస్తామని వెల్లడించారు.ప్రజా రవాణాను మరింత బలోపేతం చేసి, హైదరాబాద్ నగరంలో 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండే రవాణా వ్యవస్థను దశల వారీగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ ధరావతు వాపస్

- ఏ అక్కౌంట్ నుంచి చెల్లిస్తే దాని ద్వారానే తిరిగి చెల్లింపు
- ఆ నియోజకవర్గాల్లో దరఖాస్తునకు రేపే ఆఖరు (సెప్టెంబర్ 10) తేదీ
- హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ వి.పి.గౌతం

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబరు 8:** ఇందిరమ్మఇండ్లు టవర్స్ పథకంలో దరఖాస్తుదారులు చెల్లించిన ధరావతు తిరిగి చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైంది. హైదరాబాద్ క్యూర్ పరిధిలో నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ లో ఇండ్ల కోసం డిమాండ్ సర్వే ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. దరఖాస్తు సమయంలో ధరావతు (ఇఎండి) గా పదివేల రూపాయలను స్వీకరించారు. మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణతో పాటు ఇఎండి మొత్తాన్ని కూడా పూర్తిగా ఆన్ లైన్ లోనే తీసుకున్నారు.

ఈ ఇండ్ల కేటాయింపు లాటరీ ప్రక్రియ పూర్తి అయినందున, లాటరీలో ఎంపిక కాని దరఖాస్తు దారులకు ఇఎండి మొత్తాన్ని తిరిగి చెల్లిస్తున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ విపి గౌతం తెలిపారు. దరఖాస్తు దారులు తాము ఏ అక్కౌంట్ నుంచి ఈ మొత్తాన్ని చెల్లించారో అదే అక్కౌంట్ కు జమ చేస్తున్నామన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియకు లాటరీలో ఎంపికైన వారు సహకరించాలని వైస్ ఛైర్మన్ కోరారు.ఇందుకోసం ప్రత్యేకంగా ఎటువంటి దరఖాస్తులను సమర్పించాల్సిన అవసరం లేదని, వారం రోజుల్లో గా ఈ చెల్లింపుల ప్రక్రియ పూర్తి అవుతుందని వెల్లడించారు.అయితే కొంత మంది దరఖాస్తు దారులు, తాము ఆయా మీ సేవా కేంద్రాల్లో నగదు ద్వారా చెల్లించామని, లేదా ఇతరుల అక్కౌంట్ నుంచి చెల్లించామని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చారు. ఇలా చెల్లించిన వారికి ఈ ధరావతు మొత్తం వారికే జమ అయ్యేలా చూడటానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందుకోసం హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్ సైట్ tghb.telangana.gov.in ద్వారా ఈ నెల 10 వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. లేని పక్షం లో ఏ అకౌంట్ ద్వారా చెల్లింపు జరిగిందో, అదే అకౌంట్ కు తిరిగి జమ అవుతుందని తెలిపారు.

**కొనసాగుతున్న వెరిఫికేషన్ ప్రక్రియ...కార్యాలయాల చుట్టూ తిరగవద్దు**

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ లో లాటరీ ద్వారా ఎంపికైన వారి వివరాల పరిశీలన కొనసాగుతున్నదనీ, ఈ ప్రక్రియ పూర్తి కావడానికి మరికొన్ని రోజుల సమయం పడుతుందని వైస్ ఛైర్మన్ శ్రీ విపి గౌతం తెలిపారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత అర్హులైన వారికి ఇండ్ల కేటాయింపు పత్రాలను (అలాట్మెంట్ లెటర్) అందచేస్తామన్నారు. ప్రతిపాదించిన 7340 ఇండ్లకు వెయిటింగ్ లిస్ట్ తో కలిపి సుమారు 10 వేల మందిని లాటరీ ద్వారా ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. వారు సమర్పించిన వివరాల్లోని వాస్తవికతను క్షేత్రస్థాయిలో నిర్ధారించుకోడానికే వెరిఫికేషన్ ప్రక్రియ చేపడుతున్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ తరువాత ఈ పథకం కింద లబ్ధిదారులు చెల్లించాల్సిన మొత్తాన్ని ఏ విధంగా, ఏ ఖాతాలో చెల్లించాలన్న దానిని అలాట్మెంట్ లెటర్ లో పొందు పరుస్తా మన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియకు లాటరీలో ఎంపికైన వారు సహకరించాలని వైస్ ఛైర్మన్ కోరారు. ఈ ఇండ్లకు సంబంధించిన సమాచారం కోసం ప్రత్యేకంగా హౌసింగ్ బోర్డు కార్యాలయాలచుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, వాట్సాప్/ఎస్ఎంఎస్ వంటి వాటి ద్వారా అవసరమైన సమాచారం అందిస్తున్నామని, ఇతరత్రా ఏమైనా సందేహాలుంటే కాల్ సెంటర్ కు ఫోన్ (నెం. 040 24603572) చేయవచ్చని ఆయన సూచించారు.

**నాలుగు నియోజకవర్గాల్లో దరఖాస్తులకు రేపే (10 సెప్టెంబర్ )ఆఖరు తేదీ**

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో భాగంగా తొలుత 16 నియోజకవర్గాల నుంచి దరఖాస్తులను స్వీకరించి, లాటరీ ద్వారా ఇండ్ల కేటాయింపు ప్రక్రియను కూడా పూర్తి చేయగా, మరో 4 నియోజకవర్గాల్లో ప్రస్తుతం దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్నది. చాంద్రాయణగుట్ట, ఎల్.బి.నగర్, ముషీరాబాద్, గోషామహల్ నియోజకవర్గాల పరిధిలో నిర్మించనున్న టవర్స్ లోని ఇండ్ల కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ దరఖాస్తులను ఈ నెల 10 వ తేదీ వరకు సమర్పించవచ్చనీ, ఈ నియోజకవర్గాల్లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ విధానాలు, ప్రజలకు మధ్య ఒక ద్విముఖ వారధిగా

# ప్రధాన పాత్ర పోషిస్తోన్న పీఐబీ: శ్రీ సిద్ధార్థ్ బోడ్కే, ఏడీజీ, పీఐబీ అహ్మదాబాద్







- **అహ్మదాబాద్‌లోని ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీఎల్, సబర్మతి హై-స్పీడ్ రైల్ మల్టీమోడల్ హబ్, సీఈపీటీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన తెలంగాణ మీడియా ప్రతినిధుల బృందం**

**హైదరాబాద్, వెలుతురు**

**2026 సెప్టెంబర్ 8:** గుజరాత్ మీడియా పర్యటనలో ఉన్న హైదరాబాద్ పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) ఆధ్వర్యంలోని 10 మంది సభ్యుల తెలంగాణ మీడియా ప్రతినిధుల బృందం.. మొదటి రోజు అహ్మదాబాద్‌లోని కీలకమైన మౌలిక వసతుల కేంద్రాలు, విద్యా సంస్థలు, చారిత్రక ప్రదేశాలను సందర్శించింది.గుజరాత్‌లో సమాచార– ప్రసార మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమాలు, అభివృద్ధి కార్యకలాపాలపై అవగాహన పొందడానికి పీఐబీ అహ్మదాబాద్ కార్యాలయంలో జరిగిన బ్రీఫింగ్ సెషన్‌తో ఈ బృందం పర్యటనను ప్రారంభించింది.తెలంగాణ మీడియా ప్రతినిధులతో మాట్లాడిన పీఐబీ అహ్మదాబాద్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ (ఏడీజీ) శ్రీ సిద్ధార్థ్ బోడ్కే ఐఐఎస్.. సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఘనతలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో కీలక భాగస్వామిగా మీడియా పోషిస్తున్న పాత్రను ప్రధానంగా చెప్పారు.కేంద్ర ప్రభుత్వ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అందించటమే కాకుండా క్షేత్రస్థాయి నుంచి విలువైన అభిప్రాయాలను ప్రభుత్వానికి తిరిగి చేర వేయ డ ంలో పీఐబీ ఒక కీలకమైన ద్విముఖ వారధిగా (టూ–వే బ్రిడ్జ్) పనిచేస్తుందని శ్రీ సిద్ధార్థ్ బోడ్కే చెప్పారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రకు గుర్తుగా మహాత్మా గాంధీ 1915లో దక్షిణాఫ్రికా నుంచి భారత్‌కు తిరిగి వచ్చిన తర్వాత ఏర్పాటు చేసిన చారిత్రక కొచ్‌రాబ్ ఆశ్రమాన్ని ఈ బృందం సందర్శించింది. ఆశ్రమానికి ఉన్న చారిత్రక ప్రాముఖ్యత, దాని పరిరక్షణ.. ప్రారంభంలో మహాత్మా గాంధీ ఆలోచనలను, జాతీయ స్వాతంత్ర్య పోరాటాన్ని రూపుదిద్దడంలో అది పోషించిన ప్రాథమిక పాత్ర గురించి మీడియా ప్రతినిధులకు వివరించారు .అనంతరం ఈ బృందం అహ్మదాబాద్‌లోని ఆవాస ప్రణాళిక, డిజైన్ రంగంలో ప్రముఖ కేంద్రమైన సీఈపీటీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. సీఈపీటీ విశ్వవిద్యాలయ అధ్యక్షుడు ప్రొఫెసర్ బర్జోర్ మెహతా, సీనియర్ అధ్యాపకులు ప్రొఫెసర్ సాశ్వత్ బందోపాధ్యాయ, ప్రొఫెసర్ శాలిని సిన్హా, ప్రొఫెసర్ శివానంద్ స్వామి, ప్రొఫెసర్ సేజల్ పటేల్‌లతో జర్నలిస్టులు సమావేశమయ్యారు. పట్టణ ప్రణాళిక, రవాణా వ్యవస్థలు, సుస్థిర ఆవాస నిర్వహణ, వాస్తుశిల్ప రంగాల్లో విశ్వవిద్యాలయం బహుళ విభాగ విద్యా బోధన, అత్యాధునిక పరిశోధనలు, ఫలితాల ఆధారిత జోక్యాలపై ఈ చర్చలు దృష్టి సారించాయి.నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీఎల్) కార్యాలయ సందర్శన, అత్యాధునిక సబర్మతి హై–స్పీడ్ రైల్ మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌ను పరిశీలించటంలో మీడియా ప్రతినిధుల మొదటి రోజు పర్యటన ముగిసింది.





ముంబయి–అహ్మదాబాద్ హై–స్పీడ్ రైల్ (ఎంఏహెచ్‌ఎస్‌ఆర్) ప్రాజెక్ట్‌లో కొనసాగుతున్న పనుల గురించి ప్రతినిధి బృందానికి ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీఎల్ ప్రజా సంబంధాల అధికారి శ్రీ అరుణ్ బరోట్‌తో కలిసి డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ఆదిత్య సింగ్ వివరించారు.వివిధ రవాణా మార్గాల మధ్య ప్రయాణికులు ఎలాంటి అంతరాయం లేకుండా మారేలా రూపొందించిన సబర్మతి మల్టీమోడల్ హబ్‌ను మీడియా బృందం పరిశీలించింది. ఈ సదుపాయం రాబోయే హై–స్పీడ్ రైల్ టర్మినల్‌ను భారతీయ రైల్వే నెట్‌వర్క్, అహ్మదాబాద్ మెట్రో రైల్, బస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్‌తో (బీఆర్‌టీఎస్) అనుసంధానిస్తుంది. ఆధునిక ప్రయాణికుల సౌకర్యాలు, విశాలమైన పార్కింగ్ మౌలిక సదుపాయాలు, హరిత భవన ప్రమాణాలు దీని ప్రత్యేకతలు.



# టీచర్స్ సమాజంతో మమేకం కావాలి, విద్యాభివృద్ధికి పాటు పడాలి



- **TPTLF రాష్ట్ర విద్యా సదస్సులో సూచించిన హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిస్టా రెడ్డి.**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**
తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈరోజు జరిగిన ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ రాష్ట్ర విద్యా సదస్సుకు ముఖ్య అతిథిగా హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిస్టా రెడ్డి హాజరై మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ టీచర్స్ కి సమస్యలు ఉంటాయి. ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ కి కూడా అనేక సమస్యలు ఉన్నాయి. వాటి పరిష్కారానికి మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి. అదే సందర్భంలో టీచర్స్ దేశానికి టార్చ్ బేరర్స్ లాంటి వారు. టీచర్స్ చేతిలో దేశ నిర్మాణం రూపుదిద్దుకుంటుంది. టీచర్స్ విద్యారంగంలో మార్పులకు ప్రయత్నం చేయాలి. కొత్త ప్రయత్నాలు చేయాలి. విద్యార్థుల భవిష్యత్ కు తోడ్పడేలా మన వంతు కృషి చేయాలి. సమాజంతో టీచర్స్ మమేకం కావాలి. సమాజానికి ఏమి కావాలో టీచర్స్ నిర్దేశం చేయాలి. విద్యా భవిష్యత్ కు, విద్యా భవిష్యత్ కు టీచర్స్ వ్యక్తిగతంగా బాధ్యతగా మార్గం చూపేలా పని చేయాలి. లక్షల మంది టీచర్స్ లెక్చరర్స్ చేతిలో కోట్ల మంది విద్యార్థుల భవిత ఆధారపడి ఉంది. ఆ చాలెంజ్ ను దృష్టిలో పెట్టుకొని సరికొత్తగా ఆలోచించాలి. అప్డేట్ కావాలి. అప్పుడే విద్యా అభివృద్ధి సాధ్యం అని అన్నారు. TPTLF రాష్ట్ర అధ్యక్షులు ఏ విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్య దేశానికి ఓ ఆస్తి. ఏ దేశ అభివృద్ధిలోనైనా విద్యారంగం కీలకపాత్ర పోషిస్తుంది. విద్య ఆ దేశ ప్రాథమిక అవసరాలు తీర్చడంతోపాటు, భవిష్యత్ కు బాట చూపెట్టాలి. అదే సందర్భంలో ఈ దేశం విద్యారంగంలో ప్రపంచ దేశాలతో పోటీ పడాల్సిన అవసరం ఉంది. విద్య నాణ్యత పెరగాలి. తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం జరుగుతుందని పెద్దలు చెప్పారు. అందుకు తరగతి గది వాతావరణం బాగుండాలి. తరగతి సరైన సౌకర్యాలతో ఉండాలి. ఆ తరగతి గదిలోనే ఈ దేశ భావిభారత పౌరుడు రూపుదిద్దు కుంటాడు. ఆ భావి విద్యార్థి నైతిక విలువలతో ఎదగాలి. సమాజం పట్ల బాధ్యతతో మెలగాలి. ముఖ్యంగా ఆ విద్యార్థి మెదడు శాస్త్రీయంగా, ప్రజాస్వామ్యంగా, నిర్భయంగా ఆలోచించాలి. అప్పుడే వారి మెదడు వికసిస్తుంది. వారి క్రియేటివిటీ పెరుగుతుంది. దానితో ఎన్నో అద్భుతాలు చేయవచ్చు. ఆ విధమైన దృక్పథం మన దేశాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెడుతుంది. ఈ దేశ విద్యారంగం ప్రపంచ స్థాయికి చేరాలంటే పాలకుల ఆలోచన ధోరణి మారాలి. విద్యారంగానికి కొఠారి కమిషన్ చెప్పినట్లు బడ్జెట్ లో కేంద్రం 10 శాతం పైగా కేటాయింపులు చేయాలి. రాష్ట్రాలలో 30శాతం కేటాయింపులు జరగాలి. పెరగాల్సిన కేటాయింపులు ఏటేటా తగ్గుతున్నాయి. 3శాతం లోపే కేంద్రం కేటాయిస్తున్నది. రాష్ట్రం 8శాతం మించడం లేదు. అభివృద్ధి చెందుతున్న దేశాలు విద్యకు ఇస్తున్న ప్రాధాన్యత ఈ దేశ పాలకులు ఇవ్వకపోవడం సిగ్గు చేటు. భావి భారత నిర్మాణం బాగుండాలంటే విద్యకు నిధుల కేటాయింపులు తప్పక పెంచాలి. అంతే కాకుండా విద్యార్థి ఈ దేశానికి సరిగా ఉపయోగపడాలి అంటే కుల, మత, ప్రాంత, భాషలకతీతంగా వ్యవహరించాలి. కుల ఉన్మాదం, మత ఉన్మాదం విడనాడాలి. కేంద్ర పాలకులు మత ఉన్మాద చర్యలకు పాల్పడటం, అశాస్త్రీయ విధానాలు అమలు పరచడం ఈ దేశ తిరోగమనానికే దారితీస్తుంది, తప్ప పురోభివృద్ధికి కాదు. కావున విద్యా వ్యవస్థను రాజ్యాంగం యొక్క లక్ష్యాలతో రూపొందించాలి. లౌకిక ప్రజాస్వామ్య విలువలను విద్యలో తప్పనిసరి చేయాలి. డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్ గారు మాట్లాడుతూ టీచర్స్ స్టూడెంట్ సైకాలజీ అర్థం చేసుకొని టీచింగ్ చేయాలని, మానసిక పరిపక్వతతో వ్యవహరిస్తూ విద్యార్థులను సమాజంలో ఎన్ని సమస్యలనైనా ఎదుర్కొనేలా తయారు చేయాలని సూచించారు. అలాగే ప్రముఖ ఎంబ్రియాలజిస్ట్ ఉపేంద్ర గారు కూడా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి TPTLF రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. విజయ్, జాయింట్ సెక్రటరీ పుట్టపాగ విజయ్, నర్సింహారావు, నాయకులు చందు, సురేందర్ లు ,SFI హైదరాబాద్ కార్యదర్శి అశోక్ రెడ్డి, DYFI హైదరాబాద్ కార్యదర్శి జావేద్, SFI అధ్యక్షులు లెనిన్, నాయకులు రాజన్న, కళాకారుడు సైదులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్న పల్లెటూరి నుంచి ‘అగ్నిపరీక్ష’ వేదిక వరక

### రాజకుమారి జీవితం ఒక స్ఫూర్తిదాయక పోరాటం

రాజకుమారి ప్రయాణం కేవలం ఒక టీవీ షోలో పాల్గొనడం కాదు. పేదరికం, అనారోగ్యం, ప్రమాదాలు, కుటుంబ బాధ్యతలు, అవమానాలు, అవకాశాల కొరత——ఇన్ని అడ్డంకులను దాటుకుని తనకంటూ ఒక గుర్తింపు సంపాదించుకోవడానికి చేసిన జీవిత పోరాటం.“వాళ్లకు నాకు ఐఫోన్, నోకియా ఫోన్‌కు ఉన్నంత తేడా ఉంది” అంటే...ఈ మాటలో ఆత్మన్యూనత కంటే వాస్తవ పరిస్థితులపై ఉన్న అవగాహనే ఎక్కువగా కనిపిస్తుంది. నగరాల్లో పెరిగిన కొందరికి శిక్షణ, ఆర్థిక సహాయం, పరిచయాలు, మంచి వేదికలు, తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాలు ముందుగానే లభించి ఉండవచ్చు. కానీ రాజకుమారి లాంటి గ్రామీణ మహిళలకు ప్రతి అడుగు ఒక పోరాటమే.ఆమె చెప్పిన తేడా ప్రతిభలో కాదు——అవకాశాల్లో, ఆర్థిక స్థితిలో, శిక్షణలో, జీవిత అనుభవాల్లో ఉన్న తేడా. ఐఫోన్, నోకియా ఫోన్ రెండూ సమాచారాన్ని చేరవేస్తాయి; వాటి సౌకర్యాలు మాత్రమే వేరు. అలాగే మనుషుల విలువలో తేడా ఉండదు——వారికి లభించిన అవకాశాల్లోనే తేడా ఉంటుంది.బాధల మధ్య కుటుంబ బాధ్యత ముగ్గురు పిల్లలకు తల్లిగా, మూడు శస్త్రచికిత్సలను ఎదుర్కొంటూ, కుటుంబాన్ని పోషించడానికి టైలరింగ్ చేయడం సాధారణ విషయం కాదు. ఒకవైపు శారీరక బాధ, మరోవైపు ఆర్థిక సమస్యలు, ఇంకోవైపు పిల్లల భవిష్యత్తుపై ఆందోళన——ఇవన్నీ ఉన్నప్పటికీ ఆమె బాధ్యత నుంచి పారిపోలేదు.సొంత ఇల్లు లేక ఆధార్ కార్డులో చిరునామా నమోదు చేయడానికి కూడా ఇబ్బంది పడిన పరిస్థితి ఆమె జీవితంలోని అస్థిరతను తెలియజేస్తుంది. మనకు సాధారణంగా కనిపించే చిరునామా కూడా కొందరి జీవితాల్లో ఒక కలగా మిగిలిపోతుందనే కఠినమైన నిజాన్ని ఇది గుర్తుచేస్తుంది.

### రోడ్డు ప్రమాదం నుంచి కొత్త జీవితం

ఘోర రోడ్డు ప్రమాదం, ముఖానికి గాయాలు, ఫేషియల్ సర్జరీలు——ఇవన్నీ ఒక వ్యక్తిని శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా కుంగదీస్తాయి. ముఖంపై గాయాలు ఎదురైనప్పుడు సమాజపు చూపులు, మాటలు, ఆత్మవిశ్వాసం కోల్పోయే పరిస్థితులు మరింత బాధ కలిగిస్తాయి.

కానీ రాజకుమారి తన గాయాలను బలహీనతగా భావించలేదు. వాటిని తన పోరాటానికి గుర్తులుగా మార్చుకున్నారు. ఒకప్పుడు ఆసుపత్రి మంచంపై జీవితంతో పోరాడిన ఆమె, తరువాత ప్రజల ముందున్న వేదికపై నిలబడటం నిజంగా గొప్ప విజయమే.

### పిల్లలే ఆమెకు జీవించే ధైర్యం

జీవితంలో తీవ్ర నిరాశ ఎదురైన సందర్భాల్లో తన పిల్లలు గుర్తుకొచ్చారని, వారు అనాథలు కాకూడదనే ఆలోచనే తనను నిలబెట్టిందని ఆమె చెప్పడం ఎంతో భావోద్వేగభరితం. పిల్లలపై ఉన్న ప్రేమ ఆమెకు బాధ్యతను మాత్రమే కాదు——జీవితాన్ని కొనసాగించే ధైర్యాన్ని కూడా ఇచ్చింది.అయితే తీవ్రమైన నిరాశ లేదా ఆత్మహత్య ఆలోచనలు ఎదురైనప్పుడు వాటిని ఒంటరిగా భరించకూడదు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, వైద్యులు లేదా మానసిక ఆరోగ్య నిపుణుల సహాయం తీసుకోవడం అత్యంత అవసరం. సహాయం కోరడం బలహీనత కాదు——జీవితాన్ని కాపాడుకునే ధైర్యమైన నిర్ణయం.

### “సింపతీ కార్డు” అనే విమర్శకు ఆటతోనే సమాధానం

ఒక వ్యక్తి తన జీవితంలోని కష్టాలను వెల్లడించినప్పుడు దానిని “సింపతీ కార్డు” అని కొట్టిపారేయడం సరికాదు. బాధలను చెప్పుకోవడం అంటే ఓట్లు అడగడం మాత్రమే కాదు; మనం చూస్తున్న వ్యక్తి వెనుక ఎంతటి పోరాటం ఉందో తెలియజేయడం కూడా.సానుభూతి ఒక్కటే ఎవరినీ ఎక్కువకాలం నిలబెట్టదు. ప్రతిభ, పట్టుదల, నిర్ణయశక్తి, పరిస్థితులకు తగ్గట్టుగా ఆడే సామర్థ్యమే చివరకు గుర్తింపును తెస్తాయి. రాజకుమారి తన బాధలను చెప్పడమే కాకుండా, తన ఆటతీరు మరియు ధైర్యంతో విమర్శలకు సమాధానం ఇచ్చారు.

**ఎందరో మహిళలకు స్ఫూర్తి**

- **రాజకుమారి జీవితం గ్రామీణ మహిళలకు ఒక ముఖ్యమైన సందేశాన్ని అందిస్తోంది:**
- **పుట్టిన ప్రదేశం మన గమ్యాన్ని నిర్ణయించదు.**
- **పేదరికం ప్రతిభను చిన్నదిగా చేయదు.**
- **శరీరంపై ఉన్న గాయాలు మన ఆత్మవిశ్వాసాన్ని ఓడించలేవు.**
- **కుటుంబ బాధ్యతలు ఉన్నప్పటికీ కలలను కొనసాగించవచ్చు.**
- **ఆలస్యంగా వచ్చిన అవకాశం కూడా జీవితాన్ని మార్చగలదు.**
- **మన కథను ఇతరులు ఎలా అర్థం చేసుకున్నారన్నది కాదు——మనం ఎలా జీవించి చూపించామన్నదే ముఖ్యం.**
- **రాజకుమారి గెలిచింది కేవలం ఒక కార్యక్రమంలోని స్థానం కాదు. తనను వెనక్కి లాగిన పరిస్థితులపై, తనను తక్కువగా చూసిన మాటలపై, తనలో కలిగిన నిరాశపై ఆమె విజయం సాధించారు.**
- **“ఆమె ముఖంపై కనిపించేవి ప్రమాదపు గాయాలు కావచ్చు... కానీ ఆమె మనసులో కనిపించేది ఓటమిని అంగీకరించని ధైర్యం. చిన్న పల్లెటూరు నుంచి పెద్ద వేదిక వరకు ఆమె వేసిన ప్రతి అడుగు——కష్టాల్లో ఉన్న మహిళలకు ఒక ఆశాకిరణం.”**

మీ నక్క యాదగిరి

# ఆరుట్ల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల అవగాహన ముగింపు సమావేశం ఘనంగా నిర్వహించారు

- **ఆరుట్ల గ్రామ ప్రజలకు అన్ని పనులపై అవగాహన కల్పించిన ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యాలయం విద్యార్థులకు అభినందనలు**
- **మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి**

**మంచాల వెలుతురు సెప్టెంబర్ 08:**

మంచాల మండలంఆరుట్ల గ్రామంలో గత కొన్ని రోజులుగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణవ్య వసాయ విశ్వవిద్యాలయం కమ్యూనిటీ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో ఆరుట్ల గ్రామంలో నిర్వ హించిన గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమం రావేపు ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రావేపులో భాగంగా విద్యార్థులు గ్రామంలో నిర్వహించిన వివి ధ అవగాహన జ్ఞానాభివృద్ధి నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి కల్పనకు సంబంధించిన కార్యక్ర మాలను ప్రదర్శిస్తూ ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజ రైన మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి ఆరుట్ల గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ వార్డుసభ్యులు గ్రామకార్యదర్శి చిలుకల వెంకటేష్ మంచాల్ మండల వ్యవసాయ అధికారి ఏవోవెం కటేష్ వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ లింగస్వామి మార్కెటింగ్ డైరెక్టర్ హనుమంత్ హాజరై విద్యార్థులకార్య క్రమాల ను పరిశీలించారుకమ్యూనిటీ సైన్స్ కళాశాల అసోసియేట్ డీన్ డాఎం ప్రీతి ముఖ్యఅతిథిగా పా ల్గొన్నారు అసోసియేట్ డీన్ గారి ప్రతినిధిగా డా చి.స్నే హలత వనరుల నిర్వహణ మరియు వి నియోగదారుల శాస్త్ర విభాగం పాల్గొన్నారు వివిధ విభాగాల ఇన్‌చార్జిలు డా ఎస్ లక్ష్మీపూజ వ స్త్రాలు మరియు దుస్తుల శాస్త్ర విభాగం డా పి శ్రీదేవి మానవ అభివృద్ధి మరియు కుటుంబ శా స్త్రాల విభాగం డా ఎస్ ప్రతిభ విస్తరణ విద్య మరియు నిర్వహణ విభాగం డా టివిఎన్ పద్మావ తి ఆహారం మరియు పోషకాహార వి భాగం కార్యక్రమంలో పాల్గొన్నా రురావేపు లో భాగంగా విద్యార్థులు గ్రామంలో నిర్వహించిన పోషకాహార అవగాహన ఆరోగ్య విద్య, బాలల అభివృద్ధి మహిళా సాధికారత గృహనిర్వహణ వస్త్రాల తయారీ మరియు కుట్టుపని వ్యవసాయ సంబంధిత అవగాహన డ్రడ్జరీ తగ్గింపు పరికరాల ప్రదర్శన పర్యావరణ పారిశుధ్యం వ్యర్థాల నిర్వహణ నైపుణ్యాభివృద్ధి మ రియు వ్యాపారాభివృద్ధి వంటి అ నేక కార్యక్రమాలకు సంబంధించినన మూనాలు చార్టులు మరియు ఇతర విద్యాసామగ్రిని ప్రదర్శించారు విద్యార్థులు గ్రామస్తులతో ప్రత్యక్షంగా పనిచేసి వారికి అవసరమైన సమాచారం నైపు ణ్యాలను అందించిన విధానాన్ని ప్రదర్శనద్వారా వివరిం చారుఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డా ఎం ప్రీతి విద్యార్థుల అనుభ వాలను తెలుసుకొని రావేపు ద్వారా విద్యార్థులకు గ్రామీణ జీవన విధానం ప్రజల అవసరాలు సమస్యలను గుర్తించడం, ప్రజలతో స మర్థవంతంగా కమ్యూనికేట్ చే యడం మరియు ఆచర ణాత్మకంగా పరి ష్కారాలను సూచించడం వంటి విలువైన అనుభవాలు లభించాయని తెలిపా రు విద్యార్థులు చేసిన కృషిని అభినందించి గ్రామస్తుల సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా హోస్ట్ కుటుంబాలు తమ అనుభ వాలను పంచుకున్నారు విద్యార్థులు తమ కు టుంబాలతో కలిసి ఉండటం గ్రామీణ జీవన విధానాన్ని తెలుసుకోవడం పరస్పరం జ్ఞానం మరియు అనుభవాలను పంచుకోవడం ద్వారా తమకు కూడా అనేక విషయాలు నేర్చుకునే అవకాశం కలిగిందని తెలిపారు. విద్యార్థులు గ్రామస్తులతో కలిసిమెలిసి పనిచేయడం ద్వారా సామాజిక బాధ్యత.కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మరియు సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించు కున్నారని పేర్కొన్నారురావేపు ముగింపు కార్యక్రమం విద్యార్థులు మరియు గ్రామస్తుల మధ్య జ్ఞాన మార్పిడి, అనుభవాల పంచుకోవడం మరియు గ్రామీణ అభివృద్ధిపై పరస్పర అవగాహన పెంపొందించే కార్యక్రమంగా విజయ వంతంగా నిలి చింది కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ ప్రజలు, అధికారులు హోస్ట్ కుటుంబాలు మరియు కళాశాల అధ్యాపకులకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.శీర్షికను ఇంకా ఆకర్ష ణీయంగా ఆరుట్లలోరావేపు ముగింపు వేడుకలు ఘనంగా విద్యార్థుల కార్యకలా పాల ప్రదర్శనగా కూడా మార్చవచ్చు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ పాలకమండలి సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

- **రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి పరిశీలన**

**రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 08:**

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మంగళవారం రాజేంద్రనగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను సందర్శించి త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్‌లో భద్రప రిచిన బ్యాలెట్ యూనిట్లు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, ఇతర ఎన్నికల సామగ్రి మరియు వాటిని భద్రపరిచిన గదులను కలెక్టర్ పరిశీ లించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎంలు, ఎన్నికల సామగ్రిని భద్రంగా భద్రపరుస్తున్న విధానాన్ని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు తదితర ఎన్నికల సామగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోడౌన్ లో భద్రపరిచిన యంత్రాల సంఖ్య, వాటి భద్రత, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీ లించారు. ఈవీఎంలు మరియు ఎన్నికల సామగ్రి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గోడౌన్ భద్రత, సీసీటీవీ పర్యవేక్షణ, సీల్ విధానం, రిజిస్టర్ల నిర్వహణ వంటి అంశాలను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని సూచిం చారు. త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ సీల్‌ను తెరిచి, భద్రపరిచిన ఈవీఎంలు, ఇతర ఎన్ని కల సామ గ్రిని పరిశీలించారు. తనిఖీ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఎన్నికల నిబం ధనల ప్రకారం గోడౌన్‌కు తిరిగి సీల్ వేయిం చారు. మొత్తం ప్రక్రియ పారదర్శకంగా, రాజకీ య పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించబడింది.

### SIR హియరింగ్ ప్రక్రియ పరిశీలన

అనంతరం రాజేంద్రనగర్ MRO కార్యాల యంలో నిర్వహిస్తున్న SIR (Special Intensive Revision) హియరింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. హియరింగ్‌కు హాజర వుతున్న ప్రజలతో మాట్లాడి, వారి దరఖాస్తులు మరియు సమర్పిస్తున్న పత్రాల వివరాలను తెలు సుకున్నారు. హియరింగ్ సమయంలో ప్రజలు అవసరమైన పత్రాలను సక్రమంగా సమర్పిం చేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. హియరింగ్ ప్రక్రియను ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని, ప్రజలకు ఎ లాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హియరింగ్‌కు వచ్చే ప్రతి దరఖా




స్తుదారునికి ప్రక్రియపై స్పష్టమైన సమాచారం అందించి, వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ శ్రీధర్, తహశీల్దార్, వేర్‌హౌస్ ఇన్‌చార్జ రాములు, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు I.N.C. నుంచి ఎన్. ధనుంజయ, BJP నుంచి వై. శ్రీధర్, BRS నుంచి వీర్లపల్లి నవీన్ కుమార్, CPIM నుంచి జంగయ్య పాల్గొన్నారు.



## వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ -2027లో పాల్గొనాలని రంగారెడ్డి జిల్లా యువతకు ఆహ్వానం

**రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 08:**

భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే దిశగా యువత ఆలోచనలు, నూతన ఆవిష్కరణలు, సృజనాత్మ కతను ప్రోత్సహించేందుకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని MY Bharat నిర్వహిస్తున్న వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ (VBYLD)–2027లో రంగారెడ్డి జిల్లా యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అధికారులు పిలుపునిచ్చారు. ఎంపికైన యువతకు భారత ప్రధానమంత్రి సమక్షంలో తమ ఆలోచనలను, అభిప్రాయాలను వివరించే అవకాశం లభిస్తుంది.హైదరాబాద్‌లోని PIB కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో MY Bharat తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ అన్వేష్ చింతాల కార్యక్రమ వివరాలను వెల్లడిస్తూ యువత విస్తృతంగా పాల్గొనాలని కోరారు. యూత్ సర్వీసెస్ జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ రావు కూడా కార్యక్రమాన్ని




ఉద్దేశించి మాట్లాడారు. 2026 ఆగస్టు 17 నాటికి 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు కలిగిన యువత ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు. కార్యక్రమంలో Viksit Bharat Challenge, Cultural Track, Design for Bharat, Hack for Social Cause, Youth Entrepreneurs Challenge, Youth Parliament అనే ఆరు విభాగాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రానికి "Technology, Innovation & Future Readiness" అనే ప్రాంతీయ అంశాన్ని కేటాయించారు.Viksit Bharat Challengeలో డిజిటల్ క్విజ్, వ్యాసరచన, జిల్లా స్థాయి ప్రదర్శనలు, రాష్ట్ర స్థాయి ఎంపిక వంటి దశలు ఉంటాయి. జాతీయ స్థాయి తుది కార్యక్రమం 2027 జనవరి 10 నుంచి 12 వరకు న్యూఢిల్లీలో నిర్వహించనున్నారు. MY Bharat డిప్యూటీ డైరెక్టర్ స్నేహల్ బసుత్కర్ రంగారెడ్డి జిల్లాలోని విద్యాసంస్థలు, NSS యూనిట్లు, యువజన సంఘాలు తమ పరిధిలోని అర్హులైన యువతను ప్రోత్సహించి కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. అర్హత కలిగిన యువత "mybharat.gov.in" (https://reference-url-citation.invalid/0) వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని క్విజ్‌లో పాల్గొనవచ్చు.

## సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ ను విజయవంతం చేద్దాం

- **రంగారెడ్డి జిల్లా నుండి 10 వేల మందిని తరలింపునకు ఏర్పాట్లు**
- **రంగారెడ్డి జిల్లా చైర్మన్ కన్వీనర్లు ఊటు యశ్వంత్ డాక్టర్ రామారావు**

**రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 08:**

రాష్ట్ర TGEJAC పిలుపు మేరకు సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ ప్రోగ్రాం ను విజయవంతం చేయడానికి ఈరోజు రంగారెడ్డి జిల్లా TGEJAC చైర్మన్ ఊటు యశ్వంత్ కన్వీనర్ డాక్టర్ రామారావ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా లోని ఇబ్రహీంపట్నం డివిజన్, కందుకూరు డివిజన్, రాజేందర్ నగర్ డివిజన్ లలో అనేక కార్యాలయాలకి వెళ్లి ఉద్యోగస్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి చలో హైదరాబాద్ కు సమాయత్తం చేయడం జరిగింది. ఉద్యోగస్తులు అందరు 10న చలో హైదరాబాద్ కు అందరు తరలి రావడానికి సిద్ధం గా ఉన్నారని ఉద్యోగస్తులలో మంచి స్పందన కనప




దుతుందని, మరియు ఈ జిల్లా నుండి 10వేల మందికి పైగా తరలించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తూ జిల్లా లోని ప్రతి డివిజన్ స్థాయిలలో ఉద్యోగస్థులు టీచర్స్, పెన్షనర్స్ తో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది.రంగారెడ్డి జిల్లా TGEJAC చైర్మన్ ఊటు యశ్వంత్, కన్వీనర్ డాక్టర్ రామారావు, TNGO సెక్రటరీ శ్రీనివాస్, TGO కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి, శాంతిశ్రీ, గోపాల్ నాయక్, వెంకటప్ప, నాగార్జున, నూతనకంటి వెంకట్, శ్రీనివాస్ మరియు టీచర్స్ యూనియన్ నాయకులు సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## రామంతపురంలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

- **లబ్ధిదారులకు అందజేసిన మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్**

**శంకరపల్లి, వెలుతురు సెప్టెంబర్ 8 :**

శంకరపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామంతపురం 7వ వార్డులో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులకు నూతన డిజిటల్ రేషన్ కార్డులను మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ శ్వేత పాండురంగరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, నిరు పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. డిజిటల్ కార్డుల ద్వారా భవిష్యత్తులో లబ్ధిదారులకు మరింత పారద ర్శకంగా, సులభంగా సేవలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. వార్డుల అభివృద్ధికి తమ పాలకవర్గం నిరంతరం శ్రమిస్తుందని స్పష్టం చేశారు.అనంతరం వైస్ చైర్మన్ శ్వేత పాండురం గరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తాము ఎప్పుడూ ముందుం టామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో




మున్సిపల్ కౌన్సిలర్లు ప్రశాంత్, అశోక్, స్థానిక వార్డు ముఖ్య నాయకులు, మున్సిపల్ సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. నూతన కార్డులు అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆంబోతుతండా రేషన్ డీలర్ అప్లై విషయాలు గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులో పెట్టని గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

- **అంబోత్ తండా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుమార్ నాయక్**

**మంచాల వెలుతురు సెప్టెంబర్ 08:**

మంచాల మండలం ఆంబోతుతండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుమార్ నా యక్ మాట్లాడుతూ ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ కోసం అర్హత ఉన్నవాళ్లు అప్లై చేసు కోవాలని ప్ర భుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది జారీచేసి రోజులు గడుస్తున్న ఆంబోతు తండా గ్రామ.పంచా యతీ కార్యదర్శి రేషన్ డీలర్ సంబంధించిన విషయాలు ఇలాంటివి నోటీస్ బోర్డులో పెట్టకుండా గ్రామ సర్పంచి చెప్పినట్టు వింటూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నాడు ఆంబోతు. తండాకు చెందిన కొంత మంది చదువుకున్న యువకులు రేషన్ డీలర్ కోసం ఆర్డీవో కార్యాలయంలో దర ఖాస్తు చేసుకున్నారు ఆ దరఖాస్తులు పరిశీలించకుండా గ్రామంలో ని కొంత మంది గ్రామ సర్పం చికి సంబంధించిన యువకులు సొంత రాజకీయం చేస్తూ రేషన్ డీలర్ సర్పంచికి చెందిన వారికే రావాలని ప్రయత్నాలు చేస్తున్నారు అని



అన్నారు వెంటనే మంచాల మండలం తహసీల్దార్ గా రు స్పందించి గ్రామపంచాయతీ కార్యదర్శి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా చర్యలు తీసుకో వాలి అర్హులైన వారికి రేషన్ డీలర్ ఇవ్వాలని అన్నారు.

## పాఠశాలలను ఫైర్ ఎన్వోసీ నుంచి మినహాయించాలి

- **ప్రస్తుతం ఉన్న పాఠశాలకు స్వీయ ధ్రువీకరణ తీసుకుంటే సరిపోతుంది**
- **ఫైర్ శాఖ డైరెక్టర్ కు విన్నవించిన ట్రస్మా బృందం**

**మేడ్చల్ జిల్లా వెలుతురు సెప్టెంబర్ 08:**

ప్రస్తుతం నిర్వహిస్తున్న పాఠశాలలకు ఫైర్ ఎన్ఓసి ల నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యాజమాన్య సంఘం (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నానక్ రామ్ గూడ లోని తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డిపార్ట్మెంట్ (ఐ ఆర్ డి ఎ ) డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ కి ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని అందజేశారు. ఫైర్ ఎన్ ఓ సి పొందడం లో ఎకనామికల్ పాఠశాలల నిర్వహకులు పడుతున్న బాధలు,వాస్తవాలను ఆయన దృష్టికి తీసుకురావడం తీసుకెళ్లారు. నూతన నిబంధనలు రూపకల్పనాలో తమ అభిప్రాయాలను, సూచనలను పరి గణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికె నడు



స్తున్న పాఠశాలలకు కూడా ఫైర్ ఎన్ఓసి ని అడగడం సరికాదని ఎస్ ఎన్ రెడ్డి తెలిపారు. పాఠశాల నిర్వాహకు ల వద్ద నుంచి స్వీయ ధ్రువీకరణ తీసుకుంటే సరిపో తుందని తెలిపారు. డే స్కాలర్ స్కూల్స్ కమర్షియల్ క్యాటగిరిలో పరిగణించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. సెట్బాక్ లో రిలాక్సేషన్ ఇవ్వాలని కోరారు. ఎన్ ఓ సి సర్టిఫికేషన్ ఫీజు నామినల్ చేయాలన్నారు. ప్రతి పాఠశా లలో ఫైర్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం కండక్ట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలను వ్యాపార సముదాయా లు, హోటళ్లు, సినిమా థియేటర్లతో పోల్చి చూడవద్దని వా టికి పాఠశాలకు చాలా వ్యత్యాసం ఉంద న్నారు. వీట న్నిటిని దృష్టిలో ఉంచుకొని పాఠశాలను ప్రత్యేక కేటగిరి కింద పరిగణించి నిబంధనలను సరళీకృతం చేయాలని కోరారు. ఇందుకు డైరెక్టర్ సాను కూలంగా స్పందించా రని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కె అనిల్ కుమార్,కోశాధికారి కె శ్రీకాంత్ రెడ్డి లు హాజరయ్యారు.

# ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంక్షేమానికి సమిష్టిగా కృషి చేస్తాం

- సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ధరావత్ చత్రు నాయక్ మూడోసారి ఏకగ్రీవం
- ఆరోగ్య మిత్రల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రతిన
- ఏకగ్రీవంగా ఎన్నికైన ఆరోగ్యశ్రీ ఉద్యోగుల నూతన జిల్లా కమిటీ



**సూర్యాపేట, వెలుతురు సెప్టెంబర్ 08 :**
సూర్యాపేట జిల్లా ఆరోగ్యశ్రీ ఉద్యోగుల జిల్లా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. జిల్లా అధ్యక్షుడిగా ధరావత్ చత్రు నాయక్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన నాయకత్వంపై ఉద్యోగులు విశ్వాసం వ్యక్తం చేస్తూ మరోసారి జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంక్షేమం, హక్కులు, అభివృద్ధితో పాటు ఆరోగ్య మిత్రలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ సమిష్టిగా పనిచేయాలని నిర్ణయించింది.

**నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

ప్రధాన కార్యదర్శిగా వి.వెంకటలక్ష్మి , ఉపాధ్యక్షులుగా చంద్రకళ, సురేష్, గురు ప్రసాద్, మధు, సహాయ కార్యదర్శులుగా ఎం.సుజాత, కృష్ణ కుమార్, నరసింహారావు, రాధ, కోశాధికారిగా ఎస్.రమేష్, గౌరవ అధ్యక్షులుగా మండవ వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులుగా వేణుగోపాల్ రెడ్డి, గఫార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**ఉద్యోగుల సంక్షేమమే కమిటీ ప్రధాన లక్ష్యం**

నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంక్షేమం, హక్కులు, అభివృద్ధి కోసం ఐక్యంగా, సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

**ఆరోగ్య మిత్రల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం**

ఆరోగ్యశ్రీ పథకం అమలులో కీలక పాత్ర పోషిస్తున్న ఆరోగ్య మిత్రలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఉద్యోగుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఐక్యంగా పోరాడుతామని చెప్పారు.

**మూడోసారి అధ్యక్షుడిగా చత్రు నాయక్**


జిల్లా అధ్యక్షుడిగా ధరావత్ చత్రు నాయక్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల ఆరోగ్యశ్రీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన అనుభవంతో జిల్లా ఉద్యోగుల సమస్యలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లగలరనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

**సమస్యల పరిష్కారానికి ఐక్యతతో ముందుకు...**

నూతన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ ఉద్యోగులందరినీ ఐక్యం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం కోసం అవసరమైన అన్ని చర్యలను చేపడుతూ, ఆరోగ్య మిత్రల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# దుబ్బాక–మునిపంపుల గ్రామాల్లో రోడ్డు గుంతలను వెంటనే పూడ్చాలి

- ఆర్,బి కార్యాలయంలో అధికారులు అందుబాటులో లేకపోవడంతో డీఈ కాళీ కుర్చీకి వినతిపత్రాలు
- సీపీఎం సర్పంచుల వినూత్న నిరసన



**రామన్నపేట వెలుతురుసెప్టెంబర్ 08:**
దుబ్బాక–మునిపంపుల గ్రామాల మధ్య అస్తవ్యస్తంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్డు గుంతలను వెంటనే పూడ్చి, ప్రజల సమస్యను పరిష్కరించాలని మునిపంపుల, దుబ్బాక గ్రామాల సర్పంచులు బొడ్డుపల్లి వెంకటేశం, గట్టు నర్సింహ్ డిమాండ్ చేశారు. రోడ్డు మరమ్మతుల విషయంలో పలుమార్లు సంబంధిత ఆర్&బి అధికారులను కలిసి విన్నవించినప్పటికీ అధికారులు అందుబాటులో లేకపోవడం, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం వినూత్న నిరసన చేపట్టారు. అధికారులు కార్యా లయంలో అందుబాటులో లేకపోవడంతో ఆర్బి డీఈ ఖాళీ కుర్చీకి వినతిపత్రాలు సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ప్రజలు నిత్యం ప్రయాణించే ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారా యని, ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన రోడ్డు గుంతలను పూడ్చడంలో ఆర్&బి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. ప్రజల సమస్యలపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, పాదయాత్ర, ధర్నాలు, వినతి పత్రాలు అందించి నిరసనలు చేసినా పట్టించుకోకపోవడం సరికాదన్నారు.రెండు రోజుల్లో రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించకపోతే ఆయా గ్రామాల ప్రజలను సమీకరించి నిరవధిక నిరాహార దీక్ష చేపడతామని, ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ప్రజల సమస్యల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత ఆర్&బి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు మేడి గణేష్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకుడు గుండాల నరేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, వేముల మల్లేశం, కంబాలపల్లి శ్రీశైలం పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమం

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 08:**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఆచార్య ఆర్. రత్నమంజుల మాట్లాడుతూ విద్య విజ్ఞానంతో పాటు వివేకాన్ని అందిస్తుందని, ప్రతి ఒక్కరూ చదువుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన తెలుగు శాఖ అధ్యక్షులు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఇప్ప టి కీ చదువుకు నోచుకోని వారు చాలా మంది ఉన్నారని, ప్రతి ఒక్కరికి చదువు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.




విద్యాహక్కు చట్టం ప్రకారం చదువుకునే వయసు కలిగిన ప్రతి విద్యార్థి పాఠశాలలోనే ఉండాలని, అందుకు ప్రభుత్వాలు విద్యకు ఎక్కువ బడ్జెట్ కేటాయించి సంపూర్ణ అక్షరాస్యత సాధించేంతవరకు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ అక్షరాస్యతతో పోల్చినప్పుడు తెలంగాణ అక్షరాస్యత తక్కువగా ఉన్నదని తెలంగాణ రాష్ట్రం విద్యారంగానికి ఎక్కువ బడ్జెట్ కేటాయించి అందరికీ విద్య అందేలాగా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 'డిజిటల్ లిటరసీ' అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ జె. చిన్నబాబు, డాక్టర్ జి.సునీత, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి, కిషన్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. లక్ష్మీ నీలిమతో , విద్యార్థులు పాల్గొన్నారు.

# రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 08:**
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి మరియు ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల (డ్రగ్స్) దుష్పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్ అధ్యక్షత వహించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మాదకద్రవ్యాలు యువత జీవితాలను ఎలా నాశనం చేస్తున్నాయో ఆయన వివరించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, చదువుపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ సదస్సులో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటల ద్వారా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్.ఎస్.ఎస్ స్వచ్ఛంద కార్యకర్తలు, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# దళిత స్పీకర్ ను అవమానిస్తారా? ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు చావు డప్పుతో కాంగ్రెస్ హెచ్చరిక

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 08:**
తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పై బీఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ రామన్నపేటలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించింది. ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఆధ్వర్యంలో రామన్నపేట కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ ముట్టడికి చావు డప్పు వాయిస్తూ బయలుదేరారు. ఈ సందర్భంగా



విప్ వేము ల వీరేశం మాట్లాడుతూ..రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న దళిత వ్యక్తిని బీఆర్ఎస్ నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడటం దళిత సమాజాన్ని అవమానించడమే. కేసీఆర్, కేటీఆర్ లు తమ నాయకులను అదుపులో పెట్టుకోవాలి. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు" అని హెచ్చరించారు. అసెంబ్లీ స్పీకర్ పట్ల బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్న అహంకారానికి నిదర్శనమని, వెంటనే బహి రంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజం టీబీ ముక్త్ భారత్ లక్ష్యం



- క్షయ రహిత సమాజ నిర్మాణంకు ప్రతి పౌరుడు కృషి చేయాలి

**నూతనకల్ సెప్టెంబర్ 8 ( వెలుతురు ):**
క్షయ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయుష్మాన్ ఆరోగ్య శివర్ కార్యక్రమంలో భాగంగా చాతి ఎక్స్ రే శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిహెచ్ఓ చరణ్ నాయక్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు బరువు కోల్పోవడం తెమడలో రక్తజీరలు రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని వారు తెలిపారు.శిబిరంలో 100 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శర్మ వైద్య సిబ్బంది సీతారాం రెడ్డి నగేష్ జ్యోతి ప్రసాద్ మాధవరెడ్డి రవిశర్మ ఆశాలు రాజేశ్వరి రేణుక సంతోష సుహాసిని తదితరులు ఉన్నారు.




# ఫారం పాండ్ పనులను పరిశీలించిన ఎంపీడీవో రాములు, ఏపీవో వెంకన్న

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 08:**
జనంపల్లి గ్రామములో జరుగుచున్న ఫారం పాండ్ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రాములు, ఏపీవో వెంకన్న, పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వైద్య రివ్యూ శిబిరానికి అనూహ్య స్పందన

- కంటి పరీక్షలకు క్యూ కట్టిన వృద్ధులు

**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 08:**
కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 2, 2026 న మునుగోడు నియోజకవర్గ ప్రజలకు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆపరేషన్లకు ఎంపికై ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఈరోజు(మంగళవారం, 8-9-26) మరోమారు పరీక్షించడానికి మునుగోడు లోని గౌరవ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రివ్యూ వైద్య శిబిరం నిర్వహించారు.. .ఈ రివ్యూ వైద్య శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న కొత్తవారికి కూడా కంటి పరీక్షలు నిర్వహించారు . గతంలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న 95 మందికి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేసిన కండ్ల పనితీరును పరిశీలించారు.. ఇదే వైద్య శిబిరంలో మరో 195 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 52 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారు...



ఎంపికైన వారిలో 51 మందిని వెంటనే కంటి శస్త్ర చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు.127 మంది కళ్ళజోళ్ళు వాడాలని సూచించారు.ఈ 127 మందికి వచ్చేవారం కళ్ళజోళ్ల పంపిణీ జరుగుతుంది...



# ఉద్యోగుల డిమాండ్ల సాధనకు 10న చలో హైదరాబాద్

- లక్ష మందికిపైగా హాజరయ్యేలా కార్యాచరణ లో భువనగిరి నుండి పది వేల మంది ఉద్యోగస్తులును తరలించుటకు ఏర్పాట్లు
- యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగుల జేఏసీ కన్వీనర్ ధరణికోట భగత్

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 08:**
ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలన్నీ న్యాయమైన డిమాండ్లేనని, వాటిని పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ నీ సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోలేదని తెలిపారు. సమస్యల పరి ష్కారం కోసం ఈనెల 10న ఎల్బీ స్టేడియం లో నిర్వహించనున్న 'చలో హైదరాబాద్'లో భాగంగా 'హక్కుల సాధన సభ లో జిల్లా నుండి వేలాది ఉద్యోగస్తులు పాల్గొంటారు అని వెల్లడించారు. బుధవారం చౌటుప్పల్ లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో సభ పోస్టర్ ను జేఏసీ నేతలు ఆవిష్కరించారు. ఉద్యోగ, ఉపా ధ్యాయ, పెన్షనర్ సంఘాల నేతలు సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా TGEJAC జిల్లా కన్వీనర్ భగత్ మాట్లాడుతూ.. పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసి మూడేండ్లవుతున్నా ఇప్పటివరకు ప్రభుత్వం నివేదిక తీసుకోలేదన్నారు. ఆరు డీఏలు పెండింగ్ లో ఉన్నాయని, సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల కోసం ప్రభుత్వం జారీ చేసిన ఈహెచ్ఎస్ జీవో అమలు కావడం లేదని,. ప్రైవేట్ ఆస్పత్రులు సైతం ఈహెచ్ఎస్ ను అంగీకరించడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర JAC నాయకులు, MDO, డివిజనల్ పరిపాలన అధికారి, ఉపాధ్యా సంఘ నాయకులు యాదయ్య, రమేష్, రాములు లింగయ్య పంచాయతీ రాజ్ శాఖ శ్రీకాంత్ రెడ్డి, శశికాంత్ గౌడ్, రమాదేవి జిల్లా నాయకులు ఖదీర్, శ్రీకాంత్, జానయ్య శ్రీనివాస్ పెన్షనర్ సంఘం నుండి మోహన్ రెడ్డి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య పరిరక్షణకు బీఆర్ఎస్ పోరాటం




- మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల తీరుపై నిరసన.
- అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం.

**మునుగోడు, సెప్టెంబర్ 8 (వెలుతురు ):**
అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవడం, మహిళా ప్రజాప్రతినిధుల పట్ల అనుచితంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ మునుగోడులో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఆందోళన నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు వెళ్తున్న ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని విమర్శించారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు, ప్రజా సమస్యల ప్రస్తావనకు అవకాశం కల్పించాలని కోరారు.అనంతరం కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు, ఇతర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. హామీల అమలులో జాప్యం కొనసాగితే ప్రజల పక్షాన ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

**మహిళలకు భద్రత కల్పించాలి... పాల్వాయి స్రవంతి.**

మహిళా ప్రజాప్రతినిధుల పట్లే రక్షణ లేకుండా పోతే సామాన్య మహిళల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అసెంబ్లీ వద్ద చోటుచేసుకున్న ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కును ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు.మహిళలను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు బీఆర్ఎస్ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చండూరు మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, తోకల వెంకన్న, నారాయణపురం మండల అధ్యక్షుడు నర్రి నర్సింహ, అన్నేపర్తి శేఖర్, గుండ్లోరిగూడెం సర్పంచ్ జంగిలి సునీత, మొగుదాల శ్యామల, కంచి జ్యోతి, వెంకటమ్మ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.





# మన గణపతి – మట్టి గణపతి

- పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులనే పూజిద్దాం
- నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 08:**



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (POP) విగ్రహాలకు బదులుగా మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు."హమారా ఉన్నత మార్గ్" (హమ్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "మన గణపతి – మట్టి గణపతి" అనే నినాదంతో రూపొందించిన వాల్ పోస్టర్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తన చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను పూజించాలని సూచించారు. "మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం"అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. "మట్టి గణపతి మహాగణపతి" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఇంట్లో మట్టితో తయారు చేసిన గణపతిని ప్రతిష్ఠించి పూజించాలని ప్రజలను కోరారు.అదే విధంగా వినాయక మండపాల్లో మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించే నిర్వాహకులను ప్రోత్సహించేందుకు సంస్థ తరఫున ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. నవరాత్రుల్లో ఒక రోజున మట్టి గణపతిని ప్రతిష్ఠించిన మండపాలను సందర్శించి నిర్వాహకులను శాలువా, మెమొంటోలతో ఘనంగా సత్కరిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్, సంస్థ సభ్యులు తోడుపునూరి తిరుపతి, కరీంనగర్ కార్పొరేషన్ కార్పొరేటర్లు తోట అనిల్, శరత్ చంద్ర, అపర్ణ జితేందర్, దేవసాని సరస్వతి పాల్గొన్నారు.

# నేత్రదానం మహాదానం - ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

- నేత్రదానంపై అపోహలను వీడి అవగాహన పెంచుకోవాలి: మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 08:**

41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవం , జాతీయ నేత్రదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌లోని వాసన్ ఐ కేర్ హాస్పిటల్‌కు చెందిన వాసన్ ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో నేత్రదాన అవగాహన సదస్సు, అవగాహన నడకను నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్రదాన ఉద్యమంలో విశేషంగా సేవలందిస్తున్న నేత్రదాతల కుటుంబ సభ్యులు, వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆగస్టు 25వ తేదీ నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నేత్రదానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్న వాసన్ ఐ కేర్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు.కార్నియల్ బ్లైండ్‌నెస్‌ను తగ్గించేందుకు సమాజం నుంచి మరింత మద్దతు లభించేలా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రారంభించిన "స్కాన్ & ప్లెడ్జ్" కార్యక్రమాన్ని మేయర్ ప్రశంసించారు. నేత్రదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు, అపార్థాలను తొలగించి, నేత్రదానం ద్వారా మరొకరికి చూపును అందించవచ్చనే సందేశాన్ని విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. "నేత్రదానం మహాదానం. మన మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగులు నింపే గొప్ప అవకాశం నేత్రదానం ద్వారా లభిస్తుంది. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి నేత్రదానానికి ప్రతిజ్ఞ చేయాలి" అని మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కరీంనగర్‌తో పాటు పొరుగు జిల్లాల్లో కూడా నేత్రదాతల నుంచి కార్నియాలను సేకరించేందుకు వాసన్ ఐ కేర్ హాస్పిటల్‌లో 24 గంటలూ, 7 రోజులూ అందుబాటులో ఉండే కార్నియా సేకరణ టెక్నీషియన్ సేవలు అందిస్తున్నారని మేయర్ తెలిపారు. నేత్రదాన ఉద్యమానికి వైద్య సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమిష్టిగా సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మైథిలి, డాక్టర్ టి. హరిత గౌడ్, డాక్టర్ శ్రీలేఖ నేత్రదానానికి సం బంధించిన అపోహలు, అపార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. భారతదేశవ్యాప్తంగా ఉన్న ఏఎస్‌జీ–వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్‌లో విజయవంతంగా కొనసాగుతున్న "స్కాన్ & ప్లెడ్జ్" కార్యక్రమం గురించి వివరించారు.అనంతరం నేత్రదాతల కుటుంబ సభ్యులు, వాలంటీర్లు, ఎన్జీవో ప్రతినిధులను ముఖ్య అతిథి మేయర్ కొలగాని శ్రీనివాస్ సన్మానించారు.ఈ కార్యక్ర మంలో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ సెంటర్ మేనేజర్ వంశీ, వాసన్ ఐ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అరవింద్, సీనియర్ సిబ్బంది కిరణ్, ఆసుపత్రి సిబ్బంది, నేత్రదాతల కుటుంబ సభ్యు లు, వివిధ స్వచ్ఛంద ప్రతినిధులు పాల్గొన్నారు.



# వీధి వ్యాపారులకు అండగా – ఉచితంగా ఎగ్ కార్టుల పంపిణీ

- ఎగ్ కార్టులను ఆవిష్కరించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 08:**

నగరంలోని వీధి వ్యాపారులను ప్రోత్సహిస్తూ, వారికి మెరుగైన జీవనోపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మెప్మా ఆధ్వర్యంలో ఎగ్ కార్టుల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమాన్ని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించి, ఎగ్ కార్టులను ఆవిష్కరించారు.నేషనల్ ఎగ్ కో–ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని వీధి వ్యాపారుల్లో గుడ్లతో వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయిస్తున్న వారిని గుర్తించి, ప్రభుత్వం ద్వారా మంజూరైన ఎగ్ కార్టులను అర్హులైన లబ్ధిదారులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎగ్‌తో తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఆధునిక ఎగ్ కార్టుల ద్వారా వీధి వ్యాపారులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు, వారి వ్యాపార కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, వీధి వ్యాపారులు నగర ఆర్థిక వ్యవస్థలో కీలక భాగమని అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా వారికి అవసరమైన సహకారం అందిస్తూ, ఆర్థికంగా స్వయంపోషకులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం అభినందనీయమన్నారు. వీధి వ్యాపారులకు మెరుగైన వసతులు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నగరపాలక సంస్థ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కమిషనర్, గౌరవ కార్పొరేటర్లు, మెప్మా టీఎంసీలు, సీఓలు, మెప్మా సిబ్బంది, ఎగ్ కార్ట్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



# కేసీఆర్‌ను కలిసేందుకు వెళ్తే అరెస్ట్!

- హకీంపేట్ వద్ద కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యే మాణిక్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టు.

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసేందుకు ఎర్రవల్లిలోని ఆయన ఫామ్‌హౌస్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హకీంపేట్ వద్ద బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కేసీఆర్‌ను కలిసేందుకు వెళ్తున్న తమను ఎందుకు అడ్డుకుంటున్నారని కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు ఎమ్మెల్యేలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అనంతరం పోలీసులు కేటీఆర్, హరీశ్‌రావు, మాణిక్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్‌స్టేషన్లకు తరలించారు.



## కేసీఆర్ ఫామ్‌హౌస్ ముట్టడి..
# బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్

- వై. నరోత్తం సహా పలువురు బిఆర్ ఎస్ నాయకులను టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలింపు...

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్ ముట్టడికి పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తంను మంగళవారం ఉదయం సుమారు 8 గంటలకు ఆయన నివాసం నుంచి పోలీసులు అదుపులోకి తీసుకుని జహీరాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.నరోత్తంతో పాటు గుండప్ప, నామా రవికిరణ్, తాటూ నారాయణ, వెంకటేశం, తంజీమ్, గోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్ తదితర బీఆర్ఎస్ నాయకులను కూడా పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా నరోత్తం మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదన్నారు. ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను ముందస్తుగా అరెస్ట్ చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన భయాన్ని బయటపెట్టుకుంటోందని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులను అణచివేసినా ప్రజా సమస్యలపై తమ పోరాటం ఆగదని, ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



# గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న గంగిపల్లి వాసి రంగు మౌనిక

**మానకొండూర్ వెలుతురు సెప్టెంబర్ 08:**



మానకొండూర్ మండల కేంద్రంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన పూసాల శరత్ సతీమణి రంగు మౌనిక న్యాయశాస్త్రంలో పీహెచ్‌డీ పట్టా సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవంలో భాగంగా గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా ఆమె ఈ డాక్టరేట్ అందుకున్నారు. 2015లో ఎల్ఎల్‌బీ పూర్తి చేసిన మౌనిక, 2016లో నల్సార్ విశ్వవిద్యాలయం నుండి ఎల్ఎల్ఎం పట్టా పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం లా కళాశాల సీనియర్ ప్రొఫెసర్ జి.బి. రెడ్డి పర్యవేక్షణలో "బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఇన్ హైదరాబాద్ సిటీ: ఎ లీగల్ స్టడీ" అనే అంశంపై ఆమె సమర్పించిన పరిశోధనా పత్రానికి విశ్వవిద్యాలయం పీహెచ్‌డీని ప్రదానం చేసింది. న్యాయశాస్త్రం లో ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ సాధించడం పట్ల రంగు మౌనికను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజల తో పాటు గంగిపల్లి సర్పంచ్ వాల ప్రదీప్ రావు, మాజీ ఎంపీటీసీ రంగు భాస్కరాచారి ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

## బీఆర్ఎస్ నేత
# నామ రవికిరణ్ అరెస్ట్

- కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలుకు నిరసన కార్యక్రమాల నేపథ్యంలో పోలీసుల చర్య...



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**

కాంగ్రెస్ ప్రభుత్వ నయవంచన పాలనను నిరసిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొనకుండా జహీరాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ రవికిరణ్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనను జహీరాబాద్ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమాలను అడ్డుకునేందుకే పోలీసులు ముందస్తు అరెస్టులకు పాల్పడ్డారని పార్టీ నాయకులు ఆరోపించారు.

# డిగ్రీ కళాశాలలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ పై పోటీలు

- ఈనెల 11వ తేదీన నిర్వహణ ప్రొఫెసర్ రాహత్ ఖానం

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 08:**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై వివిధ పోటీలు ఈ నెల11వ తేదీన నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లాలోని జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని ఆమె పేర్కొన్నారు. స్టోరీ రైటింగ్, స్లోగన్ రైటింగ్, ఫోటోగ్రఫీ, రీల్ మేకింగ్, క్విజ్, డిబేట్ తదితర అంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలలో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ రంగస్థల నటుడు బాపనపల్లి వెంకటస్వామి ప్రత్యేక ఆకర్షణగా పాల్గొంటారని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కత్తి, ఇనుప రాడ్‌తో దాడి.. ఇద్దరు అరెస్ట్

- దిడ్గి గ్రామ శివారులో ఘటన.. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు...

**జహీరాబాద్ వెలుతురు, సెప్టెంబర్ 08:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దిడ్గి గ్రామ శివారులో ఈ నెల 6న రాత్రి జరిగిన దాడి ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను జహీరాబాద్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జహీరాబాద్ రూరల్ ఎస్ఐ రాజేందర్‌రెడ్డి, చిరాగ్‌పల్లి ఎస్ఐ వినయ్‌కుమార్ సంయుక్తంగా మంగళవారం సాయంత్రం పత్రికా ప్రకటన విడుదల చేసి వివరాలు వెల్లడించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దిడ్గి గ్రామానికి చెందిన సయ్యద్ అస్లాం (33), జుబేర్ కలిసి నీరటి రాజుతో గొడవపడి అతనిపై దాడి చేశారు. అనంతరం అక్కడికి వచ్చిన నీరటి ప్రశాంత్, నీరటి యశ్వంత్‌లను బెదిరించి, అస్లాం కత్తితో, జుబేర్ ఇనుప రాడ్‌తో దాడి చేసినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు.ఈ ఘటనలో నేరానికి ఉపయోగించిన పల్సర్ NS 200 ద్విచక్ర వాహనం (TG15F3230), కత్తి, ఇనుప రాడ్, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను సోమవారం సాయంత్రం జహీరాబాద్–NH–65 సమీపంలోని మెహఫిల్ హోటల్ వద్ద అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనపై క్రైమ్ నంబర్ 102/2026గా కేసు నమోదు చేసి, BNS 109, 115(1), 351(3), 3(5)తో పాటు SC/ST (POA) Act–2015లోని 3(1)(r)(s) సెక్షన్ల కింద దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్టైన నిందితులను జహీరాబాద్ డీఎస్పీ సమక్షంలో రిమాండ్‌కు తరలించారు. ప్రజలు గొడవలకు దూరంగా ఉండాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని జహీరాబాద్ రూరల్ పోలీసులు హెచ్చరించారు.

# శ్రీమద్ విరాట్ విశ్వకర్మ భగవానుని బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



- ఈనెల 15 నుండి 17 వరకు బ్రహ్మోత్సవాలు...

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 08:**

కరీంనగర్ పట్టణం కమాన్ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలోఈనెల 15 నుండి 17 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. మంగళ వారం రోజున ఆలయ కమిటీ సభ్యులు శ్రీమద్ విరాట్ విశ్వకర్మ భగవానుని బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి టెంపుల్ ఆలయ కమిటీ సభ్యులు, విశ్వకర్మ మరియు విశ్వబ్రాహ్మణ కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. .మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా , ఘనంగా బ్రహ్మోత్సవాల ను నిర్వహించడానికి ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 15వ తేదీన ప్రారంభమయ్యే ఈ వేడుకలు సెప్టెంబర్ 17 వరకు వివిధ విశేష పూజలు, హోమాలు , సాంస్కృతిక కార్యక్రమాలతో కన్నుల పండుగ బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. విశ్వబ్రాహ్మణ బంధువులందరూ ఈ దివ్య మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.



# వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు పెరుగుతాయి అప్రమత్తతే ప్రాణాలకు రక్షణ

**మీ యాదగిరి నక్క**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**

వర్షాకాలం ప్రారంభమైతే విద్యుత్ ప్రమాదాల తీవ్రత పెరుగుతుంది. వర్షపు నీరు, తడిగా మారిన నేల, ఈదురు గాలులు, శిథిలమైన స్తంభాలు, వదులుగా వేలాడే తీగలు, పాత వైరింగ్, సరైన ఎర్తింగ్ లేకపోవడం వంటి కారణాలు విద్యుదాఘాతానికి దారితీస్తాయి.ఇల్లు, కార్యాలయం, పాఠశాల, దేవాలయం, వ్యవసాయ పొలం, నిర్మాణ స్థలం– ప్రతి చోటా విద్యుత్ భద్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టానికి కారణమవుతుంది.

### వర్షాకాలంలో ప్రమాదాలు ఎందుకు పెరుగుతాయి?

నీరు విద్యుత్‌ను సులభంగా ప్రసరింపజేస్తుంది. వర్షానికి గోడలు, స్విచ్‌బోర్డులు, మోటార్లు, వైర్లు తడిసినప్పుడు విద్యుత్ లీకేజీ ఏర్పడవచ్చు. సరైన ఎర్తింగ్ లేకపోతే లోహపు తలుపులు, గ్రిల్స్, పైపులు, మోటారు బాడీలు, గృహోపకరణాలపై కూడా విద్యుత్ ప్రసరించే ప్రమాదం ఉంటుంది.ఈదురుగాలులకు చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలపై పడటం, తీగలు ఒకదానికొకటి తగలడం, స్తంభాలు నేలకూలడం, సర్వీస్ వైర్లు తెగిపోవడం వంటి ఘటనలు జరుగుతాయి. అందువల్ల వర్షాకాలంలో విద్యుత్ వ్యవస్థను ముందుగానే తనిఖీ చేయించుకోవాలి.

### ఇల్లు, కార్యాలయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

తడిగా ఉన్న చేతులతో స్విచ్‌లు, ప్లగ్‌లు, విద్యుత్ పరికరాలను తాకరాదు.స్విచ్ ఆఫ్ చేసిన తరువాతే ప్లగ్‌ను తొలగించాలి. వైరును లాగకుండా ప్లగ్ బాడీని పట్టుకొని తీయాలి.పాడైన ప్లగ్‌లు, స్విచ్‌లు, బల్బు హోల్డర్లు, ఎక్స్‌టెన్షన్ బోర్డులను వెంటనే మార్చాలి.గోడల నుంచి వర్షపు నీరు కారుతుంటే విద్యుత్ సరఫరాను సురక్షితంగా నిలిపివేసి, నిపుణులైన ఎలక్ట్రీషియన్‌తో తనిఖీ చేయించాలి. గోడలో తేమ ఉన్నప్పుడు స్విచ్‌బోర్డును తాకరాదు. బోర్డులోకి నీరు చేరితే ప్రధాన విద్యుత్ సరఫరాను కూడా స్వయంగా ఆపడానికి ప్రయత్నించకుండా సహాయం కోరాలి.పాతబడిన సర్వీస్ వైరు, దెబ్బతిన్న ఇన్సులేషన్, బయటకు కనిపిస్తున్న రాగి తీగలను వెంటనే మార్చించాలి.విద్యుత్ వైరింగ్‌కు నాణ్యమైన వైర్లు, సరైన సామర్థ్యం కలిగిన MCBలను ఉపయోగించాలి.షాక్ నుంచి రక్షణ కోసం 30 mA RCCB/RCBO ఏర్పాటు చేయించాలి. MCB కేవలం ఓవర్‌లోడ్, షార్ట్‌సర్క్యూట్ నుంచి రక్షిస్తుంది; విద్యుదాఘాత రక్షణకు RCCB అవసరం.ఇంటి వైరింగ్, గీజర్, ఏసీ, ఫ్రిజ్, వాషింగ్ మెషిన్, మోటారు వంటి పరికరాలకు సరైన ఎర్తింగ్ తప్పనిసరి.ఎర్తింగ్, RCCB పనితీరును అర్హత కలిగిన ఎలక్ట్రీషియన్‌తో తరచూ పరీక్షించాలి.ఒకే ప్లగ్ లేదా ఎక్స్‌టెన్షన్ బోర్డుకు ఎక్కువ పరికరాలను కలిపి ఓవర్‌లోడ్ చేయరాదు.విద్యుత్ వైర్లకు బట్టలు, ఇతర వస్తువులు వేలాడదీయరాదు. దుస్తులు ఆరబెట్టేందుకు విద్యుత్ లైన్ల సమీపంలో ఇనుప తీగలు ఉపయోగించకూడదు.బయట కనిపించేలా జాయింట్లు చేసిన వైర్లను ఉపయోగించరాదు. తప్పనిసరి జాయింట్లు సరైన జంక్షన్ బాక్స్, కనెక్టర్, ఇన్సులేషన్‌తో నిపుణులచే చేయించాలి.పిల్లలకు అందనంత ఎత్తులో స్విచ్‌బోర్డులు ఉండాలి. ప్లగ్ సాకెట్లకు చైల్డ్ సేఫ్టీ షట్టర్లు ఏర్పాటు చేయాలి.డిష్, కేబుల్, టెలిఫోన్ తీగలను విద్యుత్ లైన్లకు తగలకుండా వేర్వేరుగా ఏర్పాటు చేయాలి.భవనానికి దగ్గరగా ఉన్న విద్యుత్ తీగలకు ప్రజలు స్వయంగా ప్లాస్టిక్ తొడుగులు వేయకూడదు. విద్యుత్ శాఖకు ఫిర్యాదు చేసి అధికారికంగా సరిచేయించాలి.మెరుపులు, ఉరుములు ప్రారంభమయ్యే ముందే టీవీ, కంప్యూటర్ వంటి సున్నిత పరికరాలను స్విచ్ ఆఫ్ చేయాలి. సర్జ్ ప్రొటెక్షన్ పరికరాలను ఏర్పాటు చేయడం మంచిది.పాఠశాలలు, దేవాలయాలు, మండపా ల్లో పిల్లలకు అందే ప్రాంతాల్లో ఓపెన్ స్విచ్‌బోర్డులు, వేలాడే వైర్లు ఉండకూడదు.పంపిణీ బోర్డులను తాళం వేసి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.తాత్కాలిక మండపాలు, ఉత్సవ ప్రాంగణాల్లో వాతావరణ నిరోధకమైన డిస్ట్రిబ్యూషన్ బోర్డులు, RCCB, MCB, సరైన ఎర్తింగ్ ఏర్పాటు చేయాలి.వైర్లను తడి నేలపై, నీటి గుంటల్లో, ఇనుప స్తంభాలకు నేరుగా కట్టి ఉంచరాదు.జనరేటర్ విద్యుత్ తిరిగి ప్రధాన లైన్‌లోకి వెళ్లకుండా సరైన చేంజ్‌ఓ వర్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.వి ద్యుత్ మంటలను నీటితో ఆర్పరాదు. $CO_2$ లేదా డ్రై కెమికల్ పౌడర్ అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచాలి.కార్యక్రమం ప్రారంభించే ముందు లైసెన్స్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ లేదా అర్హత కలిగిన సూపర్‌వైజర్‌తో వ్యవస్థను తనిఖీ చేయించాలి.

### వ్యవసాయ పొలాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

పంపుసెట్ మోటారు సామర్థ్యానికి సరిపోయే నాణ్యమైన వైర్లు, స్టార్టర్, ఫ్యూజ్, రక్షణ పరికరాలను మాత్రమే ఉపయోగించాలి.పంపుసెట్, స్టార్టర్, మోటారు బాడీకి తప్పనిసరిగా సరైన ఎర్తింగ్ ఉండాలి.మోటారు కేబుళ్లను నేలపై వదులుగా వేయరాదు. ముఖ్యంగా నీటి గుంటల్లో నుంచి వైర్లు వెళ్లకుండా చూడాలి.స్టార్టర్ బాక్సును వర్షపు నీరు చేరని విధంగా, నేలకు తగినంత ఎత్తులో ఏర్పాటు చేయాలి.నీటిలో నిలబడి మోటారును ఆన్ లేదా ఆఫ్ చేయకూడదు.ఫ్యూజ్ స్థానంలో ఇనుప తీగలు, మందపాటి వైర్లు లేదా అనధికారిక వస్తువులను ఉపయోగించరాదు.రైతులు స్వయంగా ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజులు మార్చడం, AB స్విచ్ ఆపరేట్ చేయడం, విద్యుత్ తీగలను సరిచేయడం చేయకూడదు.కర్రలు, చెట్ల కొమ్మలు లేదా తాత్కాలిక స్తంభాల సహాయంతో విద్యుత్ తీగలను లాగరాదు.అడవి జంతువుల నుంచి పంటను రక్షించేందుకు పొలం చుట్టూ నేరుగా విద్యుత్ కంచె ఏర్పాటు చేయడం అత్యంత ప్రమాదకరం, చట్టవిరుద్ధం కూడా. ప్రత్యామ్నాయ భద్రతా పద్ధతులు ఉపయోగించాలి.

విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మలను స్వయంగా నరకరాదు. విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలి.భద్రత లేని ట్రాన్స్‌ఫార్మర్లు, తెరిచి ఉన్న ఫ్యూజ్ బాక్సులు, వంగిన స్తంభాలు కనిపిస్తే 1912కు ఫిర్యాదు చేయాలి.

### తెగిపడిన విద్యుత్ తీగ కనిపిస్తే

విద్యుత్ తీగ తెగిపడినా సరఫరా నిలిచిపోయిందని భావించరాదు. ఆటో రీక్లోజింగ్ లేదా ఇతర కారణాలతో తీగకు మళ్లీ విద్యుత్ రావచ్చు.తీగను, తీగ తగిలిన చెట్టు, , కంచె లేదా నీటిని తాకరాదు.కనీసం 10 మీటర్ల దూరంలో ఉండాలి.ఇతరులు, పిల్లలు, పశువులు దగ్గరకు వెళ్లకుండా హెచ్చరించాలి.విద్యుత్ 1912కు వెంటనే సమాచారం ఇవ్వాలి.ప్రమాదకర ప్రదేశంలో కాపలా ఉండవచ్చు; క తీగను కర్రతో తొలగించడానికి ప్రయత్నించరాదు.

### విద్యుత్ సిబ్బంది పాటించాల్సిన భద్రత

విద్యుత్ లైన్లపై పనులను శిక్షణ పొందిన, అధికారిక అనుమతి కలిగిన సిబ్బంది మాత్రమే చేయాలి.నిర్ణీత విధానంలో లైన్ క్లియర్–LC తీసుకోవాలి.LC తీసుకున్న వ్యక్తి అనుమతి లేకుండా లైన్‌ను తిరిగి ఛార్జ్ చేయరాదు. ప్రధాన సరఫరాతో పాటు జనరేటర్, సోలార్ లేదా ఇతర బ్యాక్‌ఫీడ్ అవకాశాలను పూర్తిగా వేరుచేయాలి. "సరఫరా లేదు" అని ఊహించకుండా, అనుమతించబడిన వోల్టేజ్ డిటెక్టర్‌తో పరీక్షించాలి.లైన్‌ను డిశ్చార్జ్ చేసి, నిర్ణీత విధానంలో ఎర్తింగ్, షార్టింగ్ చేసిన తరువాతే పని ప్రారంభించాలి.హెల్మెట్, ఇన్సులేటెడ్ గ్లౌజులు, సేఫ్టీ బెల్ట్, సేఫ్టీ షూస్, వోల్టేజ్ డిటెక్టర్, ఎర్తింగ్ రాడ్లు వంటి ప్రమాణిత రక్షణ పరికరాలను ఉపయోగించాలి.ఒంటరిగా లైన్ పని చేయకూడదు. వర్షం, మెరుపులు, ఈదురుగాలుల సమయంలో అత్యవసరం కాని పనులను వాయిదా వేయాలి.కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ 2023 భద్రతా నిబంధనల ప్రకారం విద్యుత్ వ్యవస్థల నిర్వహణలో శిక్షణ, రక్షణ పరికరాలు, సురక్షిత పని విధానాలు తప్పనిసరి.

### CEA భద్రతా నిబంధనలు–2023

విద్యుదాఘాతానికి గురైతే ఏం చేయాలి?విద్యుత్ సరఫరా కొనసాగుతుండగా బాధితుడిని చేతులతో తాకరాదు.సురక్షితంగా సాధ్యమైతే మెయిన్ స్విచ్ ఆఫ్ చేయాలి.

హైటెన్షన్ లైన్ లేదా తెగిపడిన తీగ ఉన్నప్పుడు దగ్గరకు వెళ్లకుండా వెంటనే విద్యుత్ శాఖను సంప్రదించాలి.108 అంబులెన్స్ లేదా 112 అత్యవసర సేవలకు సమాచారం ఇవ్వాలి.శిక్షణ పొందిన వ్యక్తి బాధితుడి శ్వాస, గుండె స్పందన పరిశీలించి అవసరమైతే CPR ప్రారంభించాలి. కాలిన గాయాలపై నూనె, పసుపు, టూత్‌పేస్ట్ లేదా ఇతర పదార్థాలు రాయకూడదు. శుభ్రమైన పొడి వస్త్రంతో కప్పి ఆసుపత్రికి తరలించాలి. చిన్న షాక్‌లా కనిపించినా గుండె, నరాలు, కండరాలు, అంతర్గత అవయవాలపై ప్రభావం ఉండవచ్చు. వైద్య పరీక్ష తప్పనిసరి.

### బాధితులకు పరిహారం-తాజా సమాచారం

మీరు ఇచ్చిన ముసాయిదాలో మరణ పరిహారం ₹5 లక్షలుగా ఉంది. అయితే తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి తాజా ఆదేశం ప్రకారం, విద్యుదాఘాతంతో మరణించిన శాఖేతర వ్యక్తి కుటుంబానికి ఇచ్చే ఎక్స్‌గ్రేష ియాను ₹5 లక్షల నుంచి ₹8 లక్షలకు పెంచారు. ఈ పెంపు 2026 ఏప్రిల్ 1 నుంచి జరిగిన ప్రమాదాలకు వర్తిస్తుంది. రెండు నెలల్లో పరిష్కరించని దరఖాస్తులపై ఆలస్యానికి కారణాలను నమోదు చేయాలని కూడా డిస్కంలను ఆదేశించారు.

### TGERC 2026–27 అధికారిక ఉత్తర్వు

శాశ్వత అంగవైకల్యం, గాయాలు, పశువుల మృతి, వైద్య ఖర్చులు, ఆస్తి నష్టం వంటి అంశాల్లో మొత్తం ఒకే విధంగా ఉండదు. ప్రమాద తేదీ, వైద్య ధ్రువీకరణ, వర్తించే ఉత్తర్వులు, నష్టం అంచనా ఆధారంగా మారవచ్చు. అందువల్ల ₹5 లక్షలు, ₹1 లక్ష, ₹25 వేలు లేదా మూగజీవాలకు ₹1 లక్ష అని ఒకే మొత్తంగా ప్రచురించే ముందు సంబంధిత TGSPDCL/TGNPDCL కార్యాలయంలో తాజా ఉత్తర్వులను నిర్ధారించుకోవాలి.

### ప్రమాదం జరిగిన వెంటనే:

విద్యుత్ శాఖకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలి. FIR, పంచనామా, వైద్య నివేదిక లేదా పోస్టుమార్టం నివేదిక తీసుకోవాలి.మరణ ధ్రువీకరణ, వారసత్వ ధ్రువీకరణ, బాధితుడి వివరాలు సిద్ధం చేయాలి.ప్రమాద స్థల ఫొటోలు, విద్యుత్ భద్రపరచాలి. సంబం ధిత ADE కార్యాలయంలో దరఖాస్తు సమర్పించి రసీదు తీసుకోవాలి.

### విద్యుత్ పరికరాలకు బీమా

హై వోల్టేజ్, సర్జ్, షార్ట్‌సర్క్యూట్ వల్ల ఫ్రిజ్, టీవీ, ఏసీ, కంప్యూటర్ వంటి వస్తువులు పాడైతే ప్రతి సాధారణ బీమా పాలసీ పరిహారం ఇవ్వదు. "ఎలక్ట్రికల్ లేదా ఎలక్ట్రానిక్ ఎక్విప్‌మెంట్ బ్రేక్‌డౌన్", "పవర్ సర్జ్" రక్షణ పాలసీలో ఉందో లేదో ముందుగా పరిశీలించాలి. బీమాతో పాటు సరైన ఎర్తింగ్, MCB, RCCB, సర్జ్ ప్రొటెక్షన్ పరికరాలు ఏర్పాటు చేసుకోవడం అత్యంత ముఖ్యం.

### చివరి మాట

విద్యుత్ కనిపించదు——కానీ దాని ప్రమాదం క్షణాల్లో ప్రాణాలను హరిస్తుంది. ప్రమాదం జరిగిన తరువాత పరిహారం కోసం ప్రయత్నించడం కంటే, ముందుగానే భద్రతా చర్యలు తీసుకోవడం ఎంతో మంచిది.

**"విద్యుత్ విషయంలో నిర్లక్ష్యం వద్దు---**

నిబంధనలుపాటిద్దాం–ప్రాణాలనుకాపాడుకుం దాం."

మీ యాదగిరి నక్క

# ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మ దహనం

- **దళిత వ్యతిరేకి బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయామనే అక్కసుతో దళితులపై దాడి**
- **తాత మధు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలి**
- **బిఆర్ఎస్ పార్టీ పార్టీ నుంచి భర్తరఫ్ చే యాలి**
- **గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి**




**ఇబ్రాహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 08:**

ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో శాసనసభ స్పీకర్ పై పరుష పదజాలంతో దూషించిన బిఆర్ ఎ స్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధుని తక్షణమే సస్పెండ్ చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరు తూ ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మను దగ్ధం చేసి చావుడప్పు కొట్టి నిరసనవ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర దళిత విభాగం పిలుపు మేరకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొంకని విజయ్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం దళితుల పట్ల అను చిత వ్యాఖ్యలు చేస్తున్న కించపరిచే మాటలు మాట్లాడుతున్నబిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు పెద్దఎత్తున నిరసన తెలిపారు.భారత రాజ్యాంగం కల్పించిన అత్యున్న త మైన పవిత్ర పీఠంపై ఆసీనులై ఉన్న దళిత బిడ్డ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై దొరల గడిల బానిస ఎమ్మెల్సీ తాతా మధు ఇష్టానుసారంగ నోరుపారేసుకోవడంబిఆర్ఎస్ పార్టీ యొక్క దళిత వ్యతిరేక వైఖరికి అహంకారానికి నిదర్శనం అధికారం కోల్పోయామనే అక్కసు తోదళిత నాయకత్వం ఎదుగుతుంటే చూసి ఓర్వలేక రాజ్యాంగ వ్యవస్థలను కించపరిచేలా మాట్లాడటం బిఆర్ఎస్ పార్టీ సంస్కారహీనత కు పరాకాష్ట స్పీకర్ తల్లిని అవమానించేలా మాట్లాడ టం అందరికీ జరిగిన అవమానంగా భావిస్తున్నాం మనందరం ముక్త కంఠంతో ఖండించాల్సిన అవసరం ఉంది రాజకీయాలకు అతీతంగా మనం వ్యవహరించాలి. ఇలాంటి దుర్మార్గపు పోకడలను నియంత్రించాలిఇది అత్యంత తీవ్రమైన నేరంఇది కేవలం దళితులకు జరిగిన అవమానం కాదు ఇది అందరికీ జరిగిన అవమానం ఇది తెలంగాణ చరిత్రలో చీకటి రోజు అని ఇది కేవలం స్పీకర్ కి కాదు 4 కోట్ల ప్రజల ఆత్మగౌరవానికి జరిగిన అవమానమని అన్నారు.భారతదేశ చరిత్రలో ఏ చట్టసభల్లోనూ ఇలాంటి దుర్మార్గమైన హేయమైన సంఘటన జరగలేదని పేర్కొన్నారు రా జకీయాలకు అతీతంగా ప్రతి సభ్యుడు మాట్లాడాల్సిన అవసరం ఉంది స్వాతంత్ర్యం వచ్చిన ప్పటి నుంచి ఇప్పటి వరకు ఇంతటి దుర్మార్గమైన మాటలు ఎవరూ మాట్లాడకూడదు.సభా మర్యాదను కించపరిచిన సభ్యుడిని వెంటనే అనర్హుడిగా ప్రకటించాలని ప్రతిపక్ష నాయకులు సభ కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు క్యా రగారి శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్త కురుమ శివకుమార్.రాచర్ల వెంకటేశ్వర్లు మంకాల దాసు కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గౌస్ పాషా సింగల్ విండో చైర్మన్ హన్మంత్ రెడ్డి.జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కురుమ మంగమ్మ కౌన్సిలర్స్ నీలం భాను బాబు దా రు రాఘవేందర్.దొంత రమోని భార్గవి రాజు రామదాస్ నాయక్.మార్కెట్ డైరక్టర్ మహేష్ గౌడ్ బుగ్గ రాములు కోదూరు రమేష్.ఈగల రాములు.ఏర్పుల రాజు సతీష్ సత్య వాణిప్రేమమాకాం త్ రెడ్డి రామకృష్ణ యాదవ్ భాను సుమన్ కిరణ్ నగేష్.అయాన్. ఇమ్రాన్ తదితరులు పాల్గొ న్నారు.



# పీసీపీఎన్‌డీటీ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- **భ్రూణ లింగ నిర్ధారణ ద్వారా ఆడ శిశువులపై వివక్ష, దోపిడీకి పాల్పడితే ఉపేక్షించేది లేదు: డాక్టర్ కె. ఆనంద్**



**మేడ్చల్ జిల్లా వెలుతురు సెప్టెంబర్ 08:**

రాష్ట్ర స్థాయి పీసీపీఎన్‌డీటీ టాస్క్‌ఫోర్స్ అధికారులు నిర్వహించిన తనిఖీలలో గుర్తించిన నిబంధనల ఉల్లంఘనల నేపథ్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్ జోడిమెట్ల ఎక్స్ రోడ్, పోచారం ప్రాంతంలోని అన్ష్ ఆసుపత్రిని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న పీసీపీ ఎన్‌డీటీకి సంబంధించిన చట్టబద్ధమైన రికార్డులు, నెలవారీ నివేదికలు, తప్పనిసరి రిజిస్టర్లు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, నిర్దేశిత ప్రమాణాలు, ప్రోటోకాల్స్ తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేంద్రం నిబంధనల ప్రకారం పనిచేస్తున్నదా, రిజిస్ట్రేషన్ చెల్లుబాటు, తప్పనిసరి రికార్డుల నిర్వహణతో పాటు పీసీపీఎన్‌డీటీ చట్టం, నిబంధనలను పూర్తిగా పాటిస్తున్నారా అనే అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ కె. ఆనంద్ మాట్లాడుతూ గర్భస్థ శిశువు లింగాన్ని నిర్ధారించి వెల్లడించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని, తద్వారా ఆడ శిశువులపై వివక్ష, భ్రూణహత్యలకు దారితీసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. వైద్య సేవలను ఆసరాగా చేసుకుని ప్రజలను, ముఖ్యంగా మహిళలను దోపిడీ చేసే విధానాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.పీసీపీఎన్‌డీటీ చట్టంలోని అన్ని నిబంధనలు, నిర్దేశిత ప్రమాణాలు మరియు ప్రోటోకాల్స్‌ను ప్రతి రిజిస్టర్డ్ కేంద్రం తప్పనిసరిగా పాటించాలని డాక్టర్ కె. ఆనంద్ సూచించారు. ప్రజా ప్రయోజనాలను కాపాడటం, లింగ వివక్షను అరికట్ట డం, ఆడ శిశువుల రక్షణకు భరోసా కల్పించడం లక్ష్యంగా జిల్లాలో పీసీపీఎన్‌డీటీ చట్ట అమలుపై నిరంతర తనిఖీలు, పర్యవేక్షణ కొనసాగుతాయని తెలిపారు.ఈ తనిఖీలో సీఐఏ /పీసీపీఎన్డీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గీతా ప్రసాద్, డిప్యూటీ డెమో శ్రీమతి వసంత రెడ్డి పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కోరుతూ సమాచార శాఖలో లంచ్ అవర్ డెమాన్‌స్ట్రేషన్




**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 8:**

ఉద్యోగుల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఈజేఏసీ హైదరాబాద్ సిటీ ఆధ్వర్యంలో సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయ ఆవరణలో మంగళవారం భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 10న చేపట్టనున్న 'చలో హైదరాబాద్ – మహా ధర్నా' కార్యక్రమంలో భాగంగా ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.టీజీఈజేఏసీ హైదరాబాద్ సిటీ కన్వీనర్ కందూరి వెంకట్, చైర్మన్ కట్కూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖలోని ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి ఉద్యోగుల వరకు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు తమ ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. పీఆర్సీ అమలు, పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను విడుదల చేయడం, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయడం, జీపీఎఫ్ బకాయిలను విడుదల చేయడం, ఈహెచ్‌ఎస్ ఆరోగ్య పథకాన్ని అమలు చేయడం సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. సెప్టెంబర్ 10న నిర్వహించనున్న 'చలో హైదరాబాద్ – మహా ధర్నా'ను విజయవంతం చేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ నాయకులు కట్కూరి శ్రీకాంత్, కందూరి వెంకట్, టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.బీ కృష్ణ యాదవ్, వెంకట్ గండూరి, వనజ, వెంకటేష్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు డి. శ్రీనివాస్, ఎస్. వెంకటేశ్వర్ రావు, హాష్మి, జైరాం మూర్తి, యామిని, సంపత్, గోవర్ధన్, టిఎన్‌జిఓఎస్ ఐ&పిఆర్ యూనిట్ కార్యవర్గ సభ్యులు డి. జితేందర్, సి. నాగరాజు, రాజకుమార్, అఖిల్, ఎ. అనిల్, ఎం. మీనాక్షి, ఇందిరా, టి. దుర్గాప్రసాద్, టి. స్వర్ణలత, చిరంజీవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో సెప్టెంబర్ 9న కిసాన్ మేళాకొంగరకలాన్

**రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 08:**

రంగారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ATMA పథకం కింద రైతుల కోసం కిసాన్ మేళాను 09.09.2026న ఉదయం 10.00 గంటల నుండి కొంగరకలాన్‌లోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ (IDOC) ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. ఈ కిసాన్ మేళాలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొననున్నారు. వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు సంబంధించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన పంట సాగు పద్ధతులు, అధిక దిగుబడుల సాధన, పంటల వైవిధ్యీకరణ, సుస్థిర వ్యవసాయం, యాంత్రీకరణ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు.మేళాలో వ్యవసాయ శాఖతో పాటు ఉద్యానవన, పట్టు పరిశ్రమ, మత్స్య, పశుసంవర్ధక తదితర అనుబంధ శాఖలు మరియు వివిధ వ్యవసాయ సంస్థలు/కంపెనీల ఆధ్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు. రైతులకు అందుబాటులో ఉన్న వివిధ ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రోన్ల వినియోగం మరియు ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై ప్రత్యక్షంగా సమాచారం అందించనున్నారు.ఈ సందర్భంగా రైతులు–శాస్త్రవేత్తల పరస్పర చర్చా కార్యక్రమం నిర్వహించి, రైతులు తమ పంటలకు సంబంధించిన సమస్యలను నిపుణులతో చర్చించి తగిన సలహాలు పొందే అవకాశం కల్పించనున్నారు.రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కిసాన్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

**స్థలం: IDOC, కొంగరకలాన్, రంగారెడ్డి జిల్లా**

**తేదీ: 09.09.2026**

**సమయం: ఉదయం 10.00 గంటల నుండి.**

**జిల్లా వ్యవసాయ అధికారి.**

# శాసన మండలి నుంచి తాతా మధును తక్షణమే బర్తరఫ్ చేయాలి

- **కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మిగౌడ్...**
- **దళిత జాతిని హేళన చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ - కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు ...**
- **కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన....**



**కేసముద్రం వెలుతురు సెప్టెంబర్ 08:**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఆక్షేపమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును శాసన మండలి సభ్యత్వాని నుండి తక్షణమే బర్తరఫ్ చేయాలని కేసముద్రం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సమ్మిగౌడ్ తీవ్రంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నాయకులు, కార్యకర్తలు భారీ నిరసన నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. స్పీకర్ పదవికి, దళిత సమాజానికి వ్యతిరేకంగా మాట్లాడటం రాజ్యాంగ విలువలను తీవ్రంగా అవమానించడమేనని నినాదాలు చేశారు.అనంతరం సీనియర్ నాయకులు మాట్లాడుతూ...తాతామధును వెంటనే శాసన మండలి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సమ్మిగౌడ్ మాట్లాడుతూ..."ఉన్నతమైన రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడిన తీరు అత్యంత హేయమైనదన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను, ప్రజాస్వామ్య పద్ధతులను కించపరిచే హక్కు ఎవరికీ లేదని తెలిపారు. తాతా మధుపై తక్షణమే అనర్హత వేటు వేసి, శాసన మండలి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. చట్టపరంగా ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు." ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ స్థానానికి ప్రత్యేక గౌరవం ఉంటుందని, అలాంటి పదవిలో ఉన్న దళిత నేతపై అనుచిత వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమని స్థానిక కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ పదవికి తాతా మధు అనర్హుడని, ఆయన వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంబటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వరరావు, రావుల మురళి, బందారు వెంకన్న, కదిర సురేందర్, వల్లందాసు రవి, తరాల వీరేష్, రాంబాబు,రడెం వెంకన్న, రడెం శ్రీనివాస్,పోలెపాక నాగరాజు, ఆయూబ్ ఖాన్, శ్రీహరి, దామరకోండ ప్రవీణ్,సామల నరసయ్య,కొలిపాక వెంకన్న, గ్రామాల సర్పంచ్ లు,గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శాసనసభలో స్పీకర్‌ను అగౌరవపరిచిన ఎమ్మెల్సీలపై అసెంబ్లీలో మంత్రి దామోదర రాజనర్సింహ కీలక తీర్మానం

అదేవిధంగా, మహిళల సమక్షంలో సంబంధిత సభ్యులు చొక్కాలు విప్పి అనుచితంగా, అసభ్యకరంగా ప్రవర్తించిన తీరును కూడా సభ తీవ్రంగా ఖండించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా ప్రతినిధులు పాటించాల్సిన హుందాతనం, సభ్యుల ప్రవర్తనా ప్రమాణాలకు ఇటువంటి చర్యలు విరుద్ధమని సభ అభిప్రాయపడింది. శాసనసభాపతి రాజ్యాంగబద్ధమైన హోదాలో వ్యవహరిస్తారని, ఆయన గౌరవం, అధికారం, ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా సభ్యులు ప్రవర్తించడం సభా గౌరవానికి, సభా హక్కులకు, సంస్థాగత సమగ్రతకు భంగం కలిగించే చర్యగా పరిగణిస్తున్నట్లు తీర్మానంలో స్పష్టం చేసింది.రాజకీయ విభేదాలు, వ్యక్తిగత అభ్యంతరాలు లేదా భిన్నాభిప్రాయాలు ఎన్ని ఉన్నప్పటికీ, శాసనసభాపతి హోదాలో ఉన్న వ్యక్తి గౌరవాన్ని, అధికారాన్ని కించపరిచే విధంగా సభ్యులు వ్యవహరించడాన్ని సభ ఎంత మాత్రం సమర్థించదని పేర్కొంది. అలాగే మహిళల పట్ల అనుచితంగా, అసభ్యకరంగా ప్రవర్తించే చర్యలను సహించబోమని స్పష్టం చేసింది. తమ పార్టీకి చెందిన సభ్యుల అనుచిత ప్రవర్తనకు ప్రతిపక్ష నేత కె. చంద్రశేఖర్ రావు బాధ్యత వహించి, శాసనసభ హుందాతనం, సభా మర్యాదలను పరిరక్షించేందుకు గౌరవ శాసనసభాపతికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని సభ తీర్మానించింది. ప్రస్తుతం తాతా మధుసూదన్, ఎన్. నవీన్ కుమార్ రెడ్డి తెలంగాణ శాసన మండలి సభ్యులుగా కొనసాగుతున్నందున, ఈ తీర్మానం ప్రతితో పాటు సభ ముందు ఉంచిన ఆధారాలు, సభా హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన నోటీసు, సంబంధిత కార్యకలాపాల వివరాలను గౌరవ తెలంగాణ శాసనమండలి చైర్మన్‌కు పంపించాలని సభ నిర్ణయించింది. మంత్రి ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బలపరిచారు.

# మొజ్తబాకు విదేశాల్లో ఆస్తులున్నాయా?ఇరాన్ ఏమందంటే..!

ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ కి విదేశాల్లో ఆస్తులు ఉన్నట్లుగా పలు అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలపై ఆ దేశం స్పందించింది. తమ సుప్రీం లీడర్‌పై వస్తున్న ఈ వార్తలను తోసిపుచ్చింది. ఈ మేరకు స్పందించిన భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం. అవన్నీ తప్పుడు వార్తలేనని, ఆ ప్రచారాలకు ఎటువంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది.'మా మాజీ సుప్రీం అయతుల్లా ఖమేనీ మాదిరిగానే ప్రస్తుత సుప్రీం మొజ్తబా కి కూడా ఇరాన్ వెలుపల గానీ, విదేశాల్లో గానీ ఎటువంటి ఆస్తులు లేవు. ఆయన నిరాడంబరమైన జీవితం గురించి ఇరాన్ ప్రజలకు బాగా తెలుసు. మొజ్తబాపై ఉన్న ప్రేమ, గౌరవంతోనే దేశ ప్రజలు ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. ఆయనపై తప్పుడు ప్రచారం చేయాలనే ఉద్దేశంతో కావాలనే కొందరు ఇలాంటి కథలు అల్లుతున్నారు. వీటిలో



ఎంతమాత్రమూ నిజం లేదు' అని ఇరాన్ రాయబార కార్యాలయం పేర్కొంది.

# ప్రజా సమస్యలను గాలికొదిలి వ్యక్తిగత దూషణలకు దిగడం సిగ్గుచేటు



- **జనసేన రాష్ట్ర నాయకురాలు హైందవి రెడ్డి**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**

అసెంబ్లీ వేదికగా ప్రజా ప్రతినిధులు వ్యక్తిగత దూషణలు మాని, ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న జనసేన శ్రేణుల అరెస్టులు కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్యలకు నిదర్శనమని జనసేన రాష్ట్ర నాయకురాలు హైందవి రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో తీవ్రరూపం దాల్చిన 22-A భూ సమస్యలపై అసెంబ్లీలో సవివరమైన చర్చ జరగకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి ఈ రాజకీయ డ్రామాలకు తెరలేపాయని ఆమె ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాలను ఈ రెండు పార్టీలు కలిసి పూర్తిగా అపహాస్యంపాలు చేస్తున్నాయని హైందవి రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి పరస్పర విమర్శలతో కాలక్షేపం చేయడం మానుకోవాలని హితవు పలికారు.22-A భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ తూచా తప్పకుండా అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన నిలబడి న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న జనసేన శ్రేణుల గొంతును అణచివేయాలని చూస్తే ప్రభుత్వం తీవ్ర మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హైందవి రెడ్డి హెచ్చరించారు.

# ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులు, వాణిజ్యాన్ని పెంచాలని తెలంగాణ ప్రయత్నం : ఉత్తమ్

**న్యూఢిల్లీ, వెలుతురు సెప్టెంబర్ 8, 2026:**

తెలంగాణ నుంచి బియ్యం ఎగుమతులను పెంచడంతోపాటు తెలంగాణ–ఫిలిప్పీన్స్ మధ్య వాణిజ్యాన్ని మరింత విస్తరించే అవకాశాలపై ఇరువురు నేతలు వివరణాత్మకంగా చర్చించారు.భారతదేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా అవతరించిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. భారీ పరిమాణంలో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయగల ఉత్పత్తి సామర్థ్యం, ఆధునిక రైస్ మిల్లింగ్ వ్యవస్థ, అవసరమైన అనుభవం తెలంగాణకు ఉన్నాయని తెలిపారు.తెలంగాణ నుంచి బియ్యం దిగుమతి చేసుకోవాలనే ప్రతిపాదనపై కార్యదర్శి లారెల్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ నుంచి మరింత పెద్ద పరిమాణంలో బియ్యాన్ని కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలిస్తామని ఆయన తెలిపారు. సంబంధిత ప్రభుత్వ సంస్థలు, గుర్తింపు పొందిన దిగుమతిదారులు, ఎగుమతిదారులు, రైస్ మిల్లర్ల భాగస్వామ్యంతో ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లే విధానంపై చర్చించారు.ఫిలిప్పీన్స్‌కు దిగుమతి చేసుకునే బియ్యం అవసరం గణనీయంగా ఉండటం, అంతర్జాతీయంగా బియ్యం సరఫరా చేసే దేశాల సంఖ్యను విస్తరించేందుకు ఆ దేశం ప్రయత్నిస్తుండటం నేపథ్యంలో ఈ చర్చలకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. పోటీ ధరలు, విశ్వసనీయమైన నాణ్యత, నిర్ణీత సమయంలో సరఫరా చేయగల సామర్థ్యంతో తెలంగాణ దీర్ఘకాలిక భాగస్వామిగా నిలవగలదని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.బియ్యం రకాలు, ధరలు, నాణ్యతా ప్రమాణాలు, కొనుగోలు విధానాలు, రవాణా, ధ్రువీకరణ ప్రక్రియలు, శానిటరీ మరియు ఫైటోశానిటరీ నిబంధనలపై కూడా ఇరువురు చర్చించారు. ఈ అంశాలను సంబంధిత అధికారులు, పరిశ్రమ ప్రతినిధులు పరిశీలించి, వాణిజ్య అవకాశాలను కార్యరూపంలోకి తీసుకురావడానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించారు.తెలంగాణ నుంచి మాంస ఉత్పత్తులు, నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయడంపైనా కార్యదర్శి లారెల్ ఆసక్తి వ్యక్తం చేశారు. దీనిని స్వాగతించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, విత్తనోత్పత్తి, ఆహార శుద్ధి, వ్యవసాయ అనుబంధ రంగాల్లో తెలంగాణకు బలమైన సామర్థ్యం ఉందన్నారు. ఎగుమతికి అనువైన ఉత్పత్తులు, నాణ్యతా ప్రమాణాలు, అనుమతులు, ఇతర నియంత్రణ నిబంధనలను సంబంధిత ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు రంగ ప్రతినిధులతో కలిసి పరిశీలిస్తామని తెలిపారు.అంతర్జాతీయ మార్కెట్లలో తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులకు అవకాశాలు కల్పించడం వల్ల రైతులు, రైస్ మిల్లర్లు, విత్తన కంపెనీలు, ఆహార శుద్ధి పరిశ్రమలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోని ఇతర వర్గాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని మంత్రి చెప్పారు."తెలంగాణ రైతులు, వ్యవసాయ పరిశ్రమలకు స్థిరమైన, లాభదాయకమైన అంతర్జాతీయ మార్కెట్లను సృష్టించడమే మా లక్ష్యం. ఫిలిప్పీన్స్‌కు బియ్యం, విత్తనాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను దీర్ఘకాలంపాటు విశ్వసనీయంగా సరఫరా చేయగల ఉత్పత్తి సామర్థ్యం, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక నైపుణ్యం తెలంగాణకు ఉన్నాయి" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.భారత్–ఫిలిప్పీన్స్ సంబంధాలు, ఆహార భద్రత, వ్యవసాయ సహకారం, తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్‌కు ప్రత్యక్ష వాణిజ్యాన్ని పెంచే అవకాశాలపై కూడా ఇరువురు విస్తృతంగా చర్చించారు. భారత్–ఫిలిప్పీన్స్ మధ్య



అభివృద్ధి చెందుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యంలో వ్యవసాయం, ఆహార వాణిజ్యం కీలక పాత్ర పోషించగలవని అభిప్రాయపడ్డారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి, కార్యదర్శి లారెల్ తమ తమ ప్రాంతాలను సందర్శించాల్సిందిగా పరస్పరం ఆహ్వానించుకున్నారు. 2026 డిసెంబర్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు హైదరాబాద్ రావాల్సిందిగా కార్యదర్శి లారెల్‌కు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం అందించారు.చర్చించిన అంశాలను కొనసాగిస్తూ వ్యవసాయం, బియ్యం మరియు ఆహార ఉత్పత్తుల వాణిజ్యం, విత్తనాభివృద్ధి, అనుబంధ రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని ఇరువురు నిర్ణయించారు. ఈ ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లేందుకు తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం, ఫిలిప్పీన్స్ రాయబార కార్యాలయం, సంబంధిత ఫిలిప్పీన్స్ సంస్థలు, ప్రైవేటు రంగ ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# బీసీల భూముల పై కుట్రలు చేస్తున్న అవినీతి అధికారుల భరతం పడతాం

- **రాజకీయ ఒత్తిళ్లకు భయపడి బీసీల భూములపై ఎఫ్ టి ఎల్ పరిధి నీ రుద్దుతున్న అవినీతి అధికారులు**
- **కోర్టు ఆదేశాలు ఉన్నా, మున్సిపల్ అధికారులు ప్రహరీ గోడ కూల్చివేశారు వారిపైన కోర్టు ధిక్కరణ కేసులు వేస్తాం !**
- **కోర్టు ఆదేశాలను పాటించని అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తాం**
- **చెరువు పక్కనే ఉన్నటువంటి శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రహరీ గోడ కూడా FTL లోనే ఉంది మరి దానిని ఎందుకు కూల్చడం లేదు**
- **త్వరలో రాష్ట్ర డిజిపిని కలిసి ఫిర్యాదు చేస్తాం**
- **రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారు అజీజ్ నగర్ భూమిపై స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్**
- **అజీజ్ నగర్ గ్రామంలో బీసీల భూములను పరిశీలించిన సందర్భంగా మీడియా సమావేశంలో బీసీ సంఘాల నేతల డిమాండ్**

**రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 08:**

రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మండలం, అజీజ్‌నగర్ గ్రామం, సర్వే నంబర్ 22, 22/ఆ, శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్ పరిసర ప్రాంతంలో ఉన్న దామ అరుణ్ కుమార్ గారికి సంబంధించిన భూమి విషయంలో జరుగుతున్న పరిణామాలపై బీసీ సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మంగళవారం రోజున బీసీ సంఘాలు, మీడియా ప్రతినిధులు అజీజ్ నగర్ గ్రామ పరిధిలో ఉన్నటువంటి 22, 22/ఆ సర్వే నెంబర్ లో ఉన్నటువంటి భూములను పరిశీలించి మీడియాను ఉద్దేశించి బీసీ సంఘాల నేతలు సంయుక్తంగా మాట్లాడుతూ ఈ వ్యవహారంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బీసీల భూముల విషయంలో అధికార పార్టీ నేతలు కోర్టు కేసులను, పోలీసులను, అడ్డం పెట్టుకొని బలహీన వర్గాల భూములపై కొంత మంది అవినీతి అధికారులు డబ్బులకు ఆశపడి బిసిల భూములపై కుట్రలు చేస్తూ కొంతమంది అగ్రకుల వారికి అమ్ముడుపోయి తప్పుడు నిర్ణయాలు తీసుకొని బీసీలను భయభ్రాంతులను గురి చేస్తూ ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారు, ఈ విషయంలో బీసీ సంఘాలు కమిషనర్ గారిని కలిసి నిష్పక్షపాతంగా ఈ భూములపై సమగ్ర విచారణ జరిపించి, బీసీలకు న్యాయం చేయాలని, లేకుంటే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు, భూమి విక్రయం.. ప్రత్యేక హక్కులతో న్యాయపరంగా సేల్ డీడ్ చేసుకున్న, దామ అరుణ్ కుమార్ గారు సుమారు 2 ఎకరాల భూమిని కిలారు మధుమతి, అల్లూరి నీలిమ, జూబ్లీహిల్స్ వాసులకు విక్రయించారని, ఆ సమయంలో చెల్లించాల్సిన మొత్తంలో కొంత భాగం చెల్లింపు విషయంలో సమస్య ఏర్పడటంతో, ఇరువర్గాలు మరియు వారి న్యాయవాదుల సమక్షంలో పరస్పర అంగీకారంతో సేల్ డీడ్ చేసుకున్నారని తెలిపారు.ఆ సేల్ డీడ్‌లో భూమిలో ఉన్న చెట్లు, వాటి సంరక్షణ, సాగు, పంటలు, పండ్లపై అరుణ్ దామ గారికి హక్కులు ఉండేలా, అలాగే భూమిలోకి వెళ్లేందుకు దారి ఇచ్చినప్పటికీ ఆ దారి హక్కులు అరుణ్ దామ గారికి ఉండేలా ప్రత్యేక క్లాజులు పొందుపరిచారని తెలిపారు.

### గత సుమారు పదేళ్లుగా అరుణ్ దామ గారు ఆ భూమిని తన ఆధీనంలో ఉంచుకుని

అయినప్పటికీ కోర్టు ఆదేశాలను గౌరవించకుండా రాజకీయ ఒత్తిళ్లు, బెదిరింపులు, బౌన్సర్లను ఏర్పాటు చేయడం, ఫెన్సింగ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భయభ్రాంతులకు గురిచేయడం, సెటిల్‌మెంట్ చేసుకోవాలని ఒత్తిడి చేయడం వంటి చర్యలు జరుగుతున్నాయని అరుణ్ దామ గారి పై బెదిరింపులు చేస్తున్నారని వారు ఆరోపించారు,"సెటిల్ చేసుకోకపోతే ఉన్న భూమి మొత్తం పోతుంది అని భయభ్రాంతులకు గురిచేస్తూ,కోర్టు పరిధిలో ఉన్న వ్యవహారాన్ని కోర్టులోనే తేల్చుకోవాలి కానీ బలప్రయోగం, బెదిరింపులు, రాజకీయ పలుకుబడి ద్వారా పరిష్కరించుకోవడం ఈ ప్రజాస్వామ్యంనికి ఇది విరుద్ధమని వారు అన్నారు.

### ప్రహరీ గోడ కూల్చివేతపై తీవ్ర ఆగ్రహం

" ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా దామ అరుణ్ కుమార్ గారికి చెందిన మిగిలిన భూమిలోని ప్రహరీ గోడను FTL పరిధిలో ఉందనే కారణంతో పోలీసు, మున్సిపల్ అధికారుల సమక్షంలో కూల్చివేశారని" నాయకులు ఆరోపించారు."FTL పరిధిలో ఉందని చెబుతున్నట్లయితే అధికారిక FTL మ్యాప్ ఎక్కడ? సర్వే రిపోర్ట్ ఎక్కడ? నోటీసు ఎక్కడ? కూల్చివేతకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఎక్కడ? ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఒకరి ప్రహరీ గోడను కూల్చే అధికారం ఎక్కడిదని ప్రశ్నించారు, శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రహరీ గోడ ఉంది కదా మరి దానిని ఎందుకు కూల్చలేదు.శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రహరీ గోడ చెరువుకు ఆనుకొని ఉన్నది, మరి దాని దగ్గరికి వెళ్ళకుండా, ఓన్లీ దామ అరుణ్ కుమార్ భూమికి ఉన్నటువంటి ప్రహరీ గోడ మాత్రమే కూల్చివేశారు, ఇది ఎక్కడి న్యాయం దీనికి మున్సిపల్ కమిషనర్ గారు సమాధానం చెప్పాలి, అధికారులు న్యాయబద్ధంగా వ్యవహరిస్తే శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్ కాంపౌండ్ గోడను కూడా వెంటనే కూల్చాలని వారు డిమాండ్ చేశారు.

### "బీసీ వ్యక్తి భూమి కాబట్టే ఈ ఒత్తిళ్లా?"

"దామ అరుణ్ కుమార్ అనే వ్యక్తి బీసీ వ్యక్తి కావడం వల్లనే ఆయన భూమి విషయంలో చుట్టుపక్కల ఉన్నటువంటి కొంతమంది అగ్రకులాలు, అధికారులను అడ్డుపెట్టుకొని బీసీల భూములను గుంజుకోవాలని చూస్తున్నటువంటి వారికి ఈరోజు బీసీ సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్చరించారు

### రాజకీయ, పోలీస్ ఒత్తిళ్లపై విచారణ జరపాలి

బెదిరింపులు, రాజకీయ ఒత్తిళ్లు, పోలీసుల ద్వారా ఒత్తిళ్లు, బౌన్సర్లను ఏర్పాటు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని బీసీ నాయకులు డిమాండ్ చేశారు

### బీసీ సంఘాల నాయకుల హెచ్చరిక

"ఇప్పటికైనా అధికారులు స్పందించాలి. కోర్టు ఆదేశాలను గౌరవించాలి. పోలీస్ ప్రొటెక్షన్‌ను సక్రమంగా అమలు చేయాలి. FTL పేరుతో చర్య తీసుకున్నట్లయితే దానికి సంబంధించిన పూర్తి రికార్డులను బయటపెట్టాలి. నోటీసు లేకుండా ప్రహరీ గోడ కూల్చివేత జరిగితే దానిపై బాధ్యత వహించాలి.""అధికార దుర్వినియోగం, అవినీతి అధికారులపై చట్టపరమైన చర్యల కోసం పోరాడుతాం. అవసరమైతే మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తాం. అధికారుల కార్యాలయాల ముందు ప్రజాస్వామ్య పద్ధతిలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం అని ప్రజల హక్కులను కాపాడాల్సిన అధికారులు ఎవరి ఒత్తిడికైనా లొంగితే మాత్రం చూస్తూ ఊరుకోం."

### బీసీ సంఘాల నేతలు

1. కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్<br>
2. తాటికొండ విక్రం గౌడ్<br>
3. కనకాల శ్యాం కుర్మా<br>
4. రావులకోల్ నరేష్ ప్రజాపతి<br>
5. బర్ల మనిమంజరి సగర<br>
5. ఈడిగ శ్రీనివాస్ గౌడ్<br>
6. గొడుగు మహేష్ యాదవ్<br>
7. పానుగంటి విజయ్ గౌడ్<br>
8. హనుమంతు ప్రజాపతి<br>
9. తారకేశ్వరి<br>
10. సంధ్యారాణి<br>
11. ఇంద్రం రజక<br>
12. అనంతుల సాయి గౌడ్

సమావేశంలో అనేక మంది బీసీ సంఘాల నేతలు మహిళా సంఘాల నేతలు పాల్గొనడం జరిగింది.

# నిమ్స్ ఆసుపత్రి లో మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిని పరామర్శించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**



నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట మాజీ డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డిని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ఇతర ముఖ్య నాయకులు పరామర్శించారు.ఉదయం ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తల దాడిలో తూంకుంట నర్సారెడ్డి తీవ్రంగా గాయపడటంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ సందర్భంగా నర్సారెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న పీసీసీ చీఫ్, మంత్రులు మరియు నాయకులు.. ఆయనకు అందుతున్న వైద్య చికిత్స వివరాలను తెలుసుకున్నారు. ప్రస్తుతం నర్సారెడ్డి ఆరోగ్య పరిస్థితి నిలకడగాని, అవసరమైన వైద్య చికిత్స అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. తూం కుంట నర్సా రెడ్డి పార్టీ గా అండగా ఉంటుందని ,ఆయ న త్వరగా కోలుకోవాలని నాయకులు ఆ కాంక్షించారు. ఆయనకు మెరుగైన వై ద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యులను కోరారు.

# స్పీకర్‌ను అవమానిస్తే సహించం.. ముందు క్షమాపణ చెప్పాలి: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**

శాసనసభ స్పీకర్‌ను అవమానించిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్‌కు పశ్చాత్తాపమే లేదు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్తాతా మధు వ్యాఖ్యలపై హరీశ్ రావు, కేటీఆర్ క్షమాపణ చెబుతారని అనుకున్నాం.. కానీ విచారం కూడా వ్యక్తం చేయలేదు స్పీకర్ పదవిని అవమానించడం అంటే రాజ్యాంగ వ్యవస్థనే అవమానించడం మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించి ఉంటే చర్యలు తప్పవు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, కోవా లక్షి పై జరిగిన ఘటనపై విచారణ జరుగుతోంది.హిళా ప్రజాప్రతినిధులు మాకు కూడా సోదరీమణులే.. వారిపై దాడిని ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించం తప్పు చేసిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.మహిళల అంశాన్ని అడ్డం పెట్టుకుని స్పీకర్ అవమానంపై రాజకీయాలు చేయడం సరికాదు ఒకవైపు మహిళలపై జరిగిన ఘటనపై విచారణ కోరుతూ.. మరోవైపు స్పీకర్‌పై వ్యాఖ్యలను సమర్థించడం ఏ న్యాయం? ముందు స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలి.. ఆ తర్వాతే ఇతర అంశాలపై మాట్లాడాలి.తెలంగాణ ఉద్యమంలో అణగారిన వర్గాల ప్రజలు కూడా ప్రాణత్యాగాలు చేశారు. ఉద్యమంలో పోరాడిన వర్గానికి చెందిన వ్యక్తి స్పీకర్ కావడం కొందరికి జీర్ణం కావడం లేదు.దళిత వర్గానికి చెందిన వ్యక్తి స్పీకర్ స్థానంలో ఉండడాన్ని బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతోందా?ఇది వ్యక్తిపై దాడి కాదు.. స్పీకర్ కుర్చీ గౌరవంపై జరిగిన దాడిహరీశ్ రావు మహిళా పోలీసుల సమక్షంలో షర్టు విప్పడం దేనికి సంకేతం?చట్టసభల గౌరవాన్ని కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే ఇలా వ్యవహరించడం బాధాకరంస్పీకర్‌ను అవమానించిన ఘటనపై తెలంగాణ సమాజం తీవ్రంగా స్పందిస్తోంది.దళిత సంఘాలు, ప్రజాసంఘాలు స్పీకర్‌పై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాయి.రాజకీయ పోరాటం చేయండి.. కానీ



రాజ్యాంగ పదవులను అవమానించవద్దు.మహిళలపై అన్యాయం జరిగితే ఖండిస్తాం.. స్పీకర్‌పై అవమానం జరిగితే కూడా అంతే తీవ్రంగా ఖండిస్తాం.తప్పును తప్పు అనకుండా రాజకీయ లబ్ధి కోసం మాట్లాడటం బీఆర్ఎస్‌కు తగదు ప్రజాస్వామ్యంలో నిరసనకు హక్కు ఉంది.. కానీ రాజ్యాంగ సంస్థలను అవమానించే హక్కు ఎవరికీ లేదు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గారి కృషితో గుగ్గిళ్ల - వింజపల్లి కాజ్‌వేకు రూ.1.75 కోట్ల నిధులు మంజూరు

- **తీరనున్న వాహనదారుల కష్టాలు.. రాకపోకలకు మరింత సౌలభ్యం**
- **కాజ్‌వే మంజూరుపై హర్షం వ్యక్తం చేసిన హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు**

**హుస్నాబాద్ వెలుతురు సెప్టెంబర్ 8:**

హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గారు చేస్తున్న నిరంతర కృషికి మరో ఫలితం లభించింది. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల–హుస్నాబాద్ నియోజకవర్గం లోనీ వింజపల్లి రహదారిపై కాజ్‌వే నిర్మాణానికి రూ.1.75 కోట్ల నిధులు మంజూరయ్యాయి.ఈ మేరకు పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ (రోడ్లు) G.O.Rt.No.479, తేదీ 08-09-2026 ద్వారా పరిపాలనా అనుమతులు జారీ చేసింది. CRR (Plain) 2026-27 గ్రాంట్ కింద ఈ నిధులను మంజూరు చేశారు.గుగ్గిళ్ల – వింజపల్లి మధ్య రాకపోకలకు కాజ్‌వే నిర్మాణం ఎంతో కాలంగా ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వాహనదారులు, గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగనున్నాయి. కాజ్‌వే నిర్మాణంతో రెండు గ్రామాల మధ్య రవాణా మరింత సులభతరం కానుంది.నియోజకవర్గ ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేసిన మంత్రి పొన్నం



ప్రభాకర్ కి గుగ్గిళ్ల, వింజపల్లి గ్రామాల ప్రజలు, వాహనదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ హుస్నాబాద్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ గారు కృషి చేస్తున్నారని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులు, జిల్లా స్థాయి నుంచి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులకు ఉచిత శిక్షణ

- **క్రీడాకారుల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యం : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ**
- **ఫీజుల సవరణపై సమీక్షకు కమిటీ ఏర్పాటు**

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 8:**

క్రీడా శిక్షణ ఫీజుల సవరణపై కొందరు చేస్తున్న ప్రచారం పూర్తి వాస్తవాలను ప్రతిబింబించడం లేదని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (SATG) స్పష్టం చేసింది. క్రీడా శిక్షణను ప్రజలకు మరింత అందుబాటులో ఉంచడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ మరియు ఎయిడెడ్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు జిల్లా స్థాయి మరియు అంతకంటే ఉన్నత స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఉచిత శిక్షణ కొనసాగుతుందని తెలిపింది. కొత్త ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం శిక్షణ పొందుతున్న వారిలో 42 శాతానికి పైగా మందికి ఉచిత కోచింగ్, క్రీడా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొంది.14 సంవత్సరాల అనంతరం క్రీడా శిక్షణ ఫీజులను సవరించినట్లు అథారిటీ వివరించింది. క్రీడా మౌలిక వసతుల నిర్వహణ, స్టేడియాలు, మైదానాల సంరక్షణ, క్రీడా పరికరాల కొనుగోలు, కోచ్‌ల పారితోషికాలు, విద్యుత్, భద్రతా సేవలు తదితర వ్యయాలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అంతేకాకుండా గత ఉత్తర్వుల్లో లేని విధంగా విద్యార్థుల ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఉచిత శిక్షణ కల్పించే అవకాశాన్ని కొత్త విధానంలో ప్రవేశపెట్టినట్లు వెల్లడించింది.



### ఫీజుల హేతుబద్ధీకరణకు కమిటీ

క్రీడాకారులు, తల్లిదండ్రుల నుంచి వచ్చిన సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సవరించిన ఫీజుల నిర్మాణాన్ని సమగ్రంగా పరిశీలించి అవసరమైన హేతుబద్ధీకరణకు సిఫార్సులు చేయడానికి కమిటీని ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు స్పోర్ట్స్ అథారిటీ తెలిపింది.సోమవారం ఎల్ బీ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శ్రీ కె. శివసేనారెడ్డి, వైస్ ఛైర్‌పర్సన్ & మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎ. సోనిబాలా దేవి ఆధ్వర్యంలో హైదరాబాద్ పరిధిలోని స్టేడియాల నిర్వాహకులు, , డిప్యూటీ డైరెక్టర్లతో నిర్వహిం చిన సమీక్ష సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఏ ఆర్థిక ఇబ్బందులూ క్రీడా ప్రతిభకు అడ్డంకిగా మారకూడదని ఈ సందర్భంగా ఛైర్మన్ శ్రీ కె. శివసేనారెడ్డి పేర్కొన్నారు. క్రీడాకారుల సంక్షేమమే స్పోర్ట్స్ అథారిటీకి అత్యున్నత ప్రాధాన్యమని, సమాజంలోని అన్ని వర్గాలకు క్రీడా శిక్షణ అందుబాటులో ఉండేలా చూడడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు పూర్తిగా ఉచిత కోచింగ్ అందిస్తామని ఆయన తెలిపారు. వార్షిక ట్యూషన్ ఫీజు రూ.35 వేల వరకు ఉన్న ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కూడా ఉచిత శిక్షణకు అర్హులవుతారని చెప్పారు.అలాగే గుర్తింపు పొందిన పోటీలలో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి మరియు అంతకంటే ఉన్నత స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులకు సంబంధిత క్యాలెండర్ సంవత్సరంలో తమ క్రీడా విభాగాల్లో ఉచిత శిక్షణ, ప్రాక్టీస్ సదుపాయాలు కొనసాగుతాయని వివరించారు.

### పెద్ద సంఖ్యలో క్రీడాకారులకు ఉచిత కోచింగ్

సవరించిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం స్పోర్ట్స్ అథారిటీ కేంద్రాల్లో శిక్షణ పొందుతున్న గణనీయమైన సంఖ్యలో క్రీడాకారులు ఇప్పటికే ఉచిత కోచింగ్‌కు అర్హులవుతున్నారని ఛైర్మన్ తెలిపారు.కేవీబీఆర్ ఇండోర్ స్టేడియంలో 10 క్రీడా విభాగాల్లో శిక్షణ పొందుతున్న వారిలో 57 శాతం మందికి, జింఖానా మైదానంలో 65 శాతం మందికి, హుస్సేన్ సాగర్ వాటర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్‌లో 88 శాతం మందికి ఉచిత కోచింగ్ అందనుంది. కయాకింగ్, కానోయింగ్ విభాగాల్లో శిక్షణ పొందుతున్న వారందరికీ (100 శాతం) ఉచిత శిక్షణ లభించనుంది. ఉస్మానియా యూనివర్సిటీ సైక్లింగ్ వెలోడ్రోమ్‌లో 57 శాతం మంది, ఎల్‌బీ స్టేడియంలో 42 శాతం మంది, జీఎంసీ బాలయోగి స్టేడియంలో 35 శాతం మంది ఉచిత కోచింగ్‌కు అర్హులవుతారని తెలిపారు.ఈ గణాంకాలే క్రీడా శిక్షణను పెద్ద ఎత్తున ప్రజలకు అందుబాటులో ఉంచాలనే స్పోర్ట్స్ అథారిటీ సంకల్పాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

### లాభాపేక్ష కాదు.. క్రీడాభివృద్ధే లక్ష్యం

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ లాభాపేక్షలేని ప్రజాసేవా సంస్థ అని, క్రీడల అభివృద్ధి, ప్రతిభావంతుల గుర్తింపు, నాణ్యమైన శిక్షణ, క్రీడాకారుల సంక్షేమం, మౌలిక సదుపాయాల బలోపేతమే తమ లక్ష్యమని శ్రీ శివసేనారెడ్డి తెలిపారు.హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాలు, ఇతర పట్టణాల్లో నిర్వహిస్తున్న కోచింగ్ కార్యక్రమాలు, వేసవి శిక్షణ శిబిరాలు, ప్రతిభా అన్వేషణ కార్యక్రమాల ద్వారా ప్రతి సంవత్సరం వేలాది మంది యువ క్రీడాకారులకు శిక్షణ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.తెలంగాణ యువతకు మరింత విస్తృత స్థాయిలో క్రీడా అవకాశాలు కల్పించడం, ప్రతిభను ప్రోత్సహించడం, రాష్ట్రంలో బలమైన క్రీడా వ్యవస్థను నిర్మించడమే స్పోర్ట్స్ అథారిటీ ప్రతి నిర్ణయానికి మూల సూత్రమని ఆయన స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ నేతల తీరుపై కాంగ్రెస్ సీనియర్ నేత రేగులపాటి రమ్యారావు ఆగ్రహం

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 8:**

శాసనసభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ సీనియర్ నేత రేగులపాటి రమ్యారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన శాసనసభలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అనుచితంగా వ్యవహరిస్తూ సభ గౌరవాన్ని దిగజారుస్తున్నారని ఆయన విమర్శించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులుగా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన స్థానంలో వీధి రౌడీల మాదిరిగా ప్రవర్తిస్తున్నారని రమ్యారావు మండిపడ్డారు. గతంలోనూ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో పాటు కడియం శ్రీహరిని అవమానించేలా బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యలు చేశారని ఆయన ఆరోపించారు. అసెంబ్లీ ఆవరణలో మహిళా పోలీసు సిబ్బంది పట్ల బీఆర్ఎస్ నేతలు వ్యవహరించిన తీరు అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు. మహిళా సిబ్బంది పట్ల అనుచితంగా ప్రవర్తించిన నేతలు వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.శాసనసభ ప్రాంగణంలో చోటుచేసుకున్న ఈ ఘటనలను ప్రభుత్వం, శాసనసభ స్పీకర్ తీవ్రంగా పరిగణించాలని రమ్యారావు కోరారు. సభ గౌరవాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఘటనకు బాధ్యులైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డిలను వెంటనే శాసనసభ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.



భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సభలో క్రమశిక్షణను కఠినంగా అమలు చేయాలని ఆయన కోరారు.

# మహిళా గౌరవం గాయపడిన వేళ... సభా మర్యాద తలవంచిన రోజు

- **మహిళా పోలీసులపై అవమానకర ప్రవర్తన సభ్యసమాజానికే సిగ్గుచేటు**
- **సభాపతి గౌరవాన్ని కాపాడటం పార్టీలకు అతీతంగా ప్రతి సభ్యుడి బాధ్యత**
- **మైక్‌లో వినిపించకపోయినా హేయమైన వ్యాఖ్యలను ఉపేక్షించవద్దు**
- **బీఆర్ఎస్ సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**
- **కోదాడ శాసనసభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 8:**

"ఒక మహిళగా... ఒక ప్రజాప్రతినిధిగా... ఒక బాధ్యతగల పౌరురాలిగా ఈ అంశంపై శాసనసభలో మాట్లాడాల్సి రావడమే నాకు తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. మన శాసనసభ చరిత్రలో ఇటువంటి రోజు వచ్చి ఉండకూడదు" అని కోదాడ శాసనసభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి భావోద్వేగంతో పేర్కొన్నారు.శాసనసభ సమావేశాల సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసులపై బీఆర్ఎస్‌కు చెందిన కొందరు నాయకులు, సభ్యులు ప్రదర్శించిన ప్రవర్తనను, ఉపయోగించిన అత్యంత అవమానకరమైన పదజాలాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన ప్రజాప్రతినిధులే మహిళా పోలీసుల ఆత్మగౌరవాన్ని గాయపరిచేలా వ్యవహరించడం సభ్యసమాజం తలదించుకోవాల్సిన పరిణామమని ఆవేదన వ్యక్తం చేశారు.నల్ల చొక్కాలు ధరించడంపై ఎవరికీ అభ్యంతరం లేదని, అయితే నినాదాలు, అక్షరాలతో కూడిన టీషర్టులు సభలో ప్లకార్డులుగానే పరిగణించబడతాయన్న విషయం సభ్యులందరికీ తెలుసని పేర్కొన్నారు. సభా నియమాలను తెలిసే ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించి, సమావేశాలను అడ్డుకోవడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.శాసనసభ ప్రాంగణంలో ఎక్కడ పురుష పోలీసులను, ఎక్కడ మహిళా పోలీసులను విధుల్లో నియమించాలనేది పోలీసు శాఖ నిర్ణయమని స్పష్టం చేశారు. తమకు అప్పగించిన బాధ్యతను నిర్వర్తించిన మహిళా పోలీసులను "మమ్మల్ని ఎందుకు అడ్డుకున్నారు?" అంటూ ప్రశ్నించడం, వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎవరి హక్కూ కాదన్నారు."పదిమంది పురుషులు చొక్కాలు విప్పి మహిళా పోలీసుల వైపు ముందుకు వస్తే, అక్కడ విధుల్లో ఉన్న యువ మహిళా కానిస్టేబుళ్లు ఎలాంటి మానసిక వేదనకు, భయానికి గురై ఉంటారో ఒక్క క్షణం ఊహించాలి. ఆ దృశ్యాలను ఫొటోల్లో చూడటానికే నాకు భయమేస్తోంది. విధి నిర్వహణకు వచ్చిన ఆడబిడ్డలు ఇటువంటి అవమానాన్ని ఎదుర్కోవాల్సి రావడం నా హృదయాన్ని కలచివేసింది" అని పద్మావతి రెడ్డి కన్నీటి పర్యంతమయ్యారు."ఇది మా సంస్కృతి కాదు... బాధ్యతగల శాసనసభ్యుల ప్రవర్తన అంతకన్నా కాదు. మానవత్వం తరఫున, ప్రజాప్రతినిధుల తరఫున ఆ మహిళా పోలీసు సిబ్బందికి నేను క్షమాపణ చెబుతున్నాను" అని ఆమె పేర్కొన్నారు.ఈ ఘటనలపై మహిళా శాసనసభ్యులందరూ కలిసి మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మీడియా ప్రసారాలు, దృశ్యాలు, వార్తల ద్వారా యూనిఫాం ధరించిన మహిళా పోలీసులపై జరిగిన అవమానకర చర్యలను చూసి తీవ్ర ఆగ్రహం, ఆవేదనతో ఈ ఫిర్యాదును సమర్పించినట్లు వివరించారు. ఇది కేవలం కొందరు మహిళా కానిస్టేబుళ్లకు జరిగిన అవమానం మాత్రమే కాదని, పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తున్న యావత్ మహిళా సిబ్బంది ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని స్పష్టం చేశారు.

శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి సభలో అడుగుపెట్టిన ప్రతి సభ్యుడిపైనా సభాపతి పీఠం గౌరవాన్ని కాపాడాల్సిన కనీస నైతిక బాధ్యత ఉందన్నారు. సభాపతిపై ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు ఉపయోగించిన అనుచిత పదజాలం, చేసిన హేయమైన వ్యాఖ్యలు శాసనసభ ప్రతిష్ఠకే మచ్చతెచ్చేలా ఉన్నాయని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు."సభాపతి గౌరవం ఒక వ్యక్తికి సంబంధించినది కాదు... అది మొత్తం శాసనసభ గౌరవం. సభ లోపలైనా, బయటైనా ఆ పీఠం ప్రతిష్ఠను కాపాడటం పార్టీలకు అతీతంగా ప్రతి శాసనసభ్యుడి బాధ్యత" అని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి, సహచర శాసనసభ్యులు, మంత్రి సీతక్కతోపాటు సభాపతిపై కూడా కొందరు సభ్యులు చేస్తున్న అనుచితమైన సైడ్ కామెంట్లను ఉపేక్షించరాదని కోరారు. మైక్‌లో రికార్డు కాలేదనే సాంకేతిక కారణంతో అటువంటి వ్యాఖ్యలను వదిలేయడం వల్ల అవమానకరంగా మాట్లాడేవారికి మరింత ధైర్యం కలుగుతోందన్నారు."ప్రజాస్వామ్యం మాట్లాడే స్వేచ్ఛను ఇస్తుంది... కానీ మహిళలను అవమానించే హక్కును కాదు. విమర్శించే అవకాశం ఇస్తుంది... కానీ సభాపతి పీఠాన్ని కించపరిచే అనుమతిని కాదు. మా సహనాన్ని చేతగానితనంగా భావించవద్దు. ప్రజాస్వామ్యబద్ధంగా అందరికీ అవకాశం ఇవ్వాలన్న ప్రభుత్వ విశాల దృక్పథాన్ని బలహీనతగా తీసుకోవద్దు. ఇప్పుడు పరిస్థితి సహనానికి కూడా హద్దులు దాటింది. ఇకపై ఇటువంటి చర్యలను సహించేది లేదు" అని పద్మావతి రెడ్డి స్పష్టం చేశారు.మహిళా పోలీసులపై అవమానకరంగా ప్రవర్తించిన వారితోపాటు, సభాపతి, మహిళా ప్రజాప్రతినిధులు, ముఖ్యమంత్రి, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యులందరిపైనా



కఠినమైన చర్యలు తీసుకోవాలని సభాపతిని కోరారు. "ప్రజల కన్నీళ్లు తుడవాల్సిన పవిత్రమైన శాసనసభ... మహిళల కన్నీళ్లకు కారణం కాకూడదు. ప్రజల సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలు చూపాల్సిన సభ... వ్యక్తిగత దూషణలకు, మహిళల అవమానానికి వేదిక కాకూడదు. సభా గౌరవాన్ని, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు సభాపతి దృఢమైన నిర్ణయం తీసుకోవాలి" అని శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# నల్లగొండకు జాతీయ స్థాయి గౌరవం!

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ
- మేయర్ సమర్థ నాయకత్వంఅధికారుల సమష్టి కృషి

స్వచ్ఛ వాయు సర్వేక్షణ–2026లో నల్లగొండ జాతీయ స్థాయిలో 2వ ర్యాంక్ సాధించి మరో ప్రతిష్టాత్మక గుర్తింపు దక్కించుకుంది.

నల్లగొండ సాధించిన ఈ ఘనతపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ విజయానికి కృషి చేసిన మేయర్, కార్పొరేటర్లు, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌తో పాటు అధికారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

- పచ్చదనం పెంపు
- స్వచ్ఛమైన గాలి
- దుమ్ము, ధూళి నియంత్రణ
- పరిశుభ్రతకు ప్రాధాన్యం
- నగర అభివృద్ధి

ఇలా సమగ్ర అభివృద్ధి దిశగా నల్లగొండ ముందుకు సాగుతోంది.ఈ ప్రతిష్టాత్మక విజయానికి గుర్తింపుగా రూ.20 లక్షల నగదు బహుమతితో పాటు జాతీయ అవార్డు నల్లగొండకు లభించింది.

- సహకారం కలిస్తే అభివృద్ధి..
- నాయకత్వం కలిస్తే ప్రగతి..




- ప్రజల భాగస్వామ్యం ఉంటే విజయగాథ!
- జాతీయ స్థాయిలో నల్లగొండ తన సత్తా చాటుతోంది.
- అభివృద్ధి బాటలో అగ్రగామిగా నిలుస్తోంది!

# వి.ఆర్. విద్యార్థికి కాళోజీ పురస్కారం

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 8:**
ప్రముఖ సాహితీవేత్త, కవి వి.ఆర్. విద్యార్థి 2026 కాళోజీ నారాయణరావు సాహితీ పురసారానికి ఎంపికయ్యారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించే సెప్టెంబర్ 9న ప్రజాకవి కాళోజీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సాహితీ పురసారాన్ని అందజేయనున్నారు. వి.ఆర్. విద్యార్థి అసలు పేరు వేలూరి రాములు. ఆయన కాళోజీ సోదరులకు అత్యంత సన్నిహితుడు, కాళోజీ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శిగా సేవలందించారు.వరంగల్ జిల్లాలోని సంగెం మండలం, గవిచర్లకు చెందిన విద్యార్థి సైనికుడిగా పని చేసి 1978లో ఉద్యోగానికి రాజీనామా చేసి ఐదు దశాబ్దాలుగా సాహిత్య రంగంలో తనదైన ముద్ర వేసుకున్నాడు. రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కాళోజీ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 9న ఈ అవార్డును ఇవ్వడం ఆనవాయితీగా వస్తున్నది. అవార్డు కింద జ్ఞాపికతోపాటు రూ.1,01,116 నగదు బహుమతిని అందజేయనున్నారు.కాళోజీ అభిమానులు, వి.ఆర్. విద్యార్థి అభిమానులు, సాహితీవేత్తలు, కవులు, రచయితలు, సాంస్కృతిక రంగానికి చెందిన ప్రముఖులు, సాహిత్యాభిమానులు ఈ వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని భాషా సాంస్కృతిక సంచాలకులు డా. ఏనుగు నరసింహారెడ్డి కోరారు.



# బగ్గీ ఖానాలో నూతన సిసి రోడ్డు పనుల పరిశీలన

- మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్‌కు ఘన సన్మానం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**
హిమాయత్ నగర్ డివిజన్ పరిధిలోని బగ్గీ ఖానాలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనులను సమీక్షించిన ఆమె, స్థానిక బస్తీ వాసులతో మాట్లాడి రోడ్డు అందుబాటులోకి వచ్చినందుకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోడ్డు నిర్మాణానికి సహకరించినందుకు గాను బస్తీ వాసులు మరియు స్థానిక నాయకులు మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్‌ను ఘనంగా సన్మానించి, తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు పూర్ణచందర్, బాలకిషన్, నదీమ్, జోసెఫ్, అలీ, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.







Ministry of Home Affairs
Government of India

सत्यमेव जयते

# Union Home Ministry's Vision for a DRUG FREE INDIA

Azadi Ka Amrit Mahotsav

Healthy Youth | Safe Families | Stronger Nation



"Say NO to Drugs, Say YES to Life"

— Sri Amit Shah
Union Home Minister of India

DRUG FREE INDIA
Nasha Mukt Bharat

Union Home Ministry is committed to a Drug Free India

Let us work together to build a safe, healthy and prosperous nation by preventing substance abuse and supporting our youth.

Together for a Brighter Tomorrow



## Ashwin Nallari Naidu

Management Consultant
S9 CONSULTING – Truth and Service

- Career Counselling
- Soft Skills Training
- P. O. S. H Training
- TVET NSDC Trainer from R. T. O – Australia

Working for a Safer & Healthier Society

## Why Drug Free India?

**Protects Health**
Prevents addiction, mental stress and disease.

**Strengthens Families**
Builds trust, happiness and stability.

**Empowers Youth**
Keeps dreams alive and future bright.

**Builds a Productive Society**
More skilled, more jobs, more progress.

## Join Hands for a Drug Free India

Contact for Awareness Session
**98491 94366**

*Let's Educate • Let's Prevent • Let's Build a Drug Free India*

*Drugs destroy dreams... Choose Life!*

## IMPORTANT HELPLINES

| TeleManas | Cyber Crime | Drug Abuse / Nasha Mukt Abhiyaan | EAGLE Telangana | All Purpose |
|---|---|---|---|---|
| 14416 | 1930 | 14446 | 1908 | 112 |
| Mental Health Support | Report Cyber Crimes | Help & Rehabilitation | Anti-Drug Helpline | Emergency Helpline |

STOP DRUGS SAVE LIVES

DRUG FREE INDIA
Our Responsibility • Our Future

http://spanindiango.weebly.com
Contact: 98491 94366

*Ashwin Nallari Naidu*
*UFERWAS team*

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com